ప్రజాశక్తి

బుధవారం 23 ఆగస్టు 2023

12 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలపై విస్తృత ప్రచారం : సిపిఎం

వార్త 5లో..

రహదారులపై ఇంత నిర్లక్ష్యమా..

- ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా బాగుచేయరా
- జెడ్‌పి సమావేశంలో జెడ్‌పిటిసిలు ఆగ్రహం
- సమస్యల పరిష్కారానికి చర్యలు : ఉపముఖ్యమంత్రి బూడి

మాట్లాడుతున్న బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

'గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా బాగు చేయడం లేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు' అంటూ పలువురు జెడ్‌పిటిసిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం ఛైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. మూడు మాసాల తర్వాత జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణతో పాటు మూడు జిల్లాల కలెక్టర్లు డాక్టర్ ఎ.మల్లికార్జున (విశాఖ), రవి పట్టాన్‌శెట్టి (అనకాపల్లి), సుమిత్ కుమార్ (అల్లూరి సీతారామరాజు) పాల్గొన్నారు. సమావేశంలో అనంత గిరి, కొయ్యూరు, పద్మనాభం, బుచ్చయ్యపేట, పాయకరావుపేట, పరవాడ జెడ్‌పిటిసిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారాయని, సంవత్సరాలు తరబడి వాటికి మరమ్మతులు కూడా చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా మిగతా 2లో..

సమస్యలను లేవనెత్తుతున్న సిపిఎం అనంతగిరి జెడ్‌పిటిసి గంగరాజు

వార్త మెయిన్‌లో..

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలతో సమావేశమైన సిన్హా

రెండేళ్ల తర్వాత ఉక్కు ఉత్పాదకత ఉండదు

స్టీల్‌ప్లాంట్ పర్యటనలో కేంద్ర ఉక్కు కార్యదర్శి నాగేంద్రనాథ్ సిన్హా



మొదటి పేజీ తరువాయి..

రహదారులపై ఇంత నిర్లక్ష్యమా..

వాటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల పాడేరు ప్రాంతంలో బస్సు లోయలో పడిన సంఘటన ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ఆరోపించారు. బుచ్చయ్యపేట మండలంలో రోడ్ల మరమ్మతు, కొత్తగా రోడ్ల నిర్మాణ సమయంలో రోడ్లకు అడ్డుగా ఉన్న వృక్షాలను తొలగించే సమయంలో సంబంధిత అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆ మండల జెడ్‌పిటిసి దొండా రాంబాబు అన్నారు. అనకాపల్లి జిల్లాలో నర్సీపట్నం కేంద్రంగా కొత్తగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలని, కెజిహెచ్ మాదిరిగానే నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రిలో గిరిజనులకు ప్రత్యేకంగా ట్రైబల్ సెల్ ఏర్పాటు చేయాలని అనంతగిరి సిపిఎం జెడ్‌పిటిసి దీసరి గంగరాజు కోరారు. అనకాపల్లి ప్రాంతంలో కిడ్నీ సమస్యలు అధికంగా వస్తున్నాయని ఆ ప్రాంత జెడ్‌పిటిసి ఫిర్యాదు చేయగా తక్షణం దీనిపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ఆదేశించారు. ఆర్‌బికెలు లేని చోట విత్తనాలు, ఎరువులను రైతులకు అందించే ఏర్పాట్లను ఆయా ప్రాంతాల్లోని పిఎసిఎస్‌లకు అప్పగించాలని కొందరు జెడ్‌పిటిసిలు సూచించారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ బొడ్డేడ ప్రసాద్ కూడా ఇదే ప్రతిపాదన చేశారు. విభిన్న ప్రతిభావంతులకు ఇస్తున్న సదరం సర్టిఫికెట్ల మంజూరులో అక్రమాలు జరుగుతున్నాయని, అనర్హులకు సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఒక జెడ్‌పిటిసి ఫిర్యాదు చేయగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సిఇఒ శ్రీరామమూర్తి, జిల్లా అటవీ శాఖ అధికారి అనంత శంకర్, డిసిసిబి ఛైర్మన్ కోలా గురువులు తదితరులు పాల్గొన్నారు.

చర్చ అంతంతే..

సమావేశంలో అన్ని విభాగాలపై చర్చ జరగాల్సి ఉండగా కేవలం ఆర్ అండ్ బి, వ్యవసాయం, సాగునీరు, వైద్యం అంశాలపై అరకొరగానే చర్చ జరిగింది. గత సమావేశాల్లో సభ్యులు లేవనెత్తిన పలు సందేహాలపై, ఆరోపణలపై ఎటువంటి స్పందనా ఈ సమావేశంలో కనిపించలేదు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని పొగుడుతూ మాట్లాడటం మినహా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విషయాలపై అస్సలు మాట్లాడలేదని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. జిల్లాలో తీవ్ర స్థాయిలో వర్షాభావ పరిస్థితి నెలకొన్నా.. దానిపై ఎటువంటి చర్చా లేకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి.

సదస్సులో మాట్లాడుతున్న విశ్రాంత జిల్లా జడ్జి వల్లభరావు

న్యాయ సేవలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వార్వా - నివాస్ జోన్ - 3 కమిటీ ఆధ్వర్యంలో ప్రజాప్రయోగిత న్యాయ సేవలపై అవగాహన సదస్సును ఎంవిపి కాలనీ సెక్టార్-6లోని భద్రం పార్కులో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత జిల్లా జడ్జి, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ జి.వల్లభరావు హాజరై మాట్లాడారు. ప్రజాప్రయోజన సేవకు సంబంధించి కోటి విలువ మేరకు వివాదాలను పరిష్కరించే అధికారం శాశ్వత లోక్‌అదాలత్‌కు ఉందని ఆయన తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ సేవలను వివరించారు. క్రిమినల్ కేసులను విచారించే అధికారం దీనికి లేదని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ వివాదాల పరిష్కారానికి ఎటువంటి కోర్టు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్వా జోన్ - 3 అధ్యక్షులు జెపి.శర్మ, కార్యదర్శి కుమార మంగళం, జిల్లా అధ్యక్షులు ప్రకాశరావు, కార్యదర్శి బిబి.గణేష్, సెక్టార్ 6 రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణరావు పాల్గొన్నారు.

వైవి సుబ్బారెడ్డిని కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డిని మంగళవారం రాత్రి పలువురు వైసిపి నేతలు కలిశారు. అరకు ఎంఎల్ఎ ఫాల్గుణ, ఇటీవలే ఎంఎల్‌సిగా ఎన్నికైన కుంభా రవిబాబు, మరికొంతమంది మహిళా నేతలు సుబ్బారెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ

C.M.A. No.29 / 2021

Between:
పొన్నగంటి రవికుమార్ ..అప్పిలెంట్
మరియు
పొన్నగంటి శ్రీనివాస్ కుమార్ మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్

To:
R-4: వానపల్లి దుర్గా గంగాలక్ష్మి,
W/o. రామకృష్ణ, హిందు, ఫ్లాట్ నెం.103,
కాస్మొ అపార్ట్‌మెంట్, ఉడా పార్క్ ఎదురుగా,
విశాఖపట్నం

పై నెంబరు అప్పీల్‌లో 4వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.04-09-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేని యెడల పై అప్పీల్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Md. అహ్మద్ ఆలీ
అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848403336

గ్లోబల్ మారిటైం సమ్మిట్ ఏర్పాట్లలో పోర్టు అధికారులు

రూ.34 వేల కోట్ల ఒప్పందాల దిశగా అడుగులు - తీర పరిశ్రమలపై దృష్టిసారిస్తున్న కేంద్రం

పూర్తిస్థాయిలో పిపిపి అమలుకు ప్రణాళిక - నేడు నగరంలో రోడ్ షో

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ పోర్టు ట్రస్ట్ (విపిఎ) ఈ ఏడాది అక్టోబర్‌లో 17 నుంచి 19 వరకూ జరుగనున్న గ్లోబల్ మారిటైం ఇండియా సమ్మిట్ ఏర్పాట్లలో పూర్తిగా నిమగ్నమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల భాగస్వామ్యం కోసం కేంద్రంలోని బిజెపి సర్కారు తనదైన శైలిలో దేశంలోని మేజర్ పోర్టులను డైవర్ట్ చేస్తోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఏజెన్సీలతో వైజాగ్ పోర్టు ఆధ్వర్యాన రూ.34 వేల కోట్ల పెట్టుబడుల కోసం ఈ సమ్మిట్ సందర్భంగా ప్రతిపాదనలున్నాయి. ఇప్పటికే 26 బెర్తుల్లో 11 వరకూ పిపిపిలోకి వెళ్లిపోయాయి. తాజాగా సుమారు రూ.250 కోట్లతో పోర్టు ఆసుపత్రిని సైతం పిపిపికి ఇచ్చేయాలని పోర్టు ఉన్నతాధికారులు నిర్ణయించారు. కన్సల్టెంట్లతో చర్చలు, సంప్రదింపులు గడచిన కొద్దిరోజులుగా పోర్టు కేంద్రంగా నడుస్తున్నాయి. ఢిల్లీలో జరగబోయే మారిటైం సదస్సులో ప్రధానంగా ప్రైవేట్ పెట్టుబడులపైనే కేంద్రం దృష్టిసారించింది. తీర ప్రాంతంలో పలు పరిశ్రమల ఏర్పాటుకు ఈ ఢిల్లీ సదస్సు పోర్టులను ముగ్గులోకి దించనుంది. విపిటి ఇప్పటికే ఆ దిశలో ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే. వంద శాతం ల్యాండ్‌లార్డ్ పోర్టు భావనకు ఇండియా మారిటైం సదస్సు అవకాశం కల్పించనుంది..

రోడ్ షోతో శ్రీకారం

కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గ్లోబల్ మారిటైం రోడ్ షోను విశాఖ నగరంలో వైజాగ్ పోర్టు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు మాట్లాడుతూ రూ.34 వేల కోట్ల ఒప్పందాలను పోర్టు చేసుకుని ఒప్పందాలపై ఢిల్లీ సదస్సులో సంతకాలు చేయనుందని వెల్లడించారు. ఈ రోడ్‌షోలో కేంద్ర పోర్టులు, నౌకాయాన జలరవాణా మంత్రి శర్బానంద సోనోవాల్ తన వీడియో సందేశాన్ని అందించనున్నారని పేర్కొన్నారు. విశాఖలో జరిగే రోడ్‌షోలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు, ఎపి మారిటైం, విశాఖపట్నం ఉన్నతాధికారులు, స్టీవ్‌డోర్స్, స్టేక్ హోల్డర్స్ పాల్గొనున్నారు.

ఘనంగా ముగిసిన టేబుల్ టెన్నిస్ టోర్నీ

బహుమతి అందజేస్తున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించిన 50వ ఆల్ ఇండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూషనల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ - 2023 పోటీలు మంగళవారం ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎస్.రాజారెడ్డి హాజరయ్యారు. సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా ఎంతో మంది క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. రాజారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద ఈవెంట్ ఇదని, గతంలో ఈ పోటీలలో మెరుగైన ఫలితాలు సాధించిన వారు అంతర్జాతీయ క్రీడల్లో అర్హత సాధించారని తెలిపారు. పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతలు వీరే

పురుషుల సింగిల్స్ విభాగంలో పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్‌కు చెందిన ఆచంట శరత్, మహిళా సింగల్స్ విభాగంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఆకుల శ్రీజ విజేతలుగా నిలవగా, పురుషుల డబుల్స్ విభాగంలో రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డుకు చెందిన భానుజా రోహిత్, పాల్ ఆకాష్, మహిళల డబుల్స్ విభాగంలో రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్‌కు చెందిన ముఖర్జీ సుతీర్థ, బైస్య పోయిమంటిలు విజేతలుగా నిలిచారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A.1102/2019 and I.A.1103/2023 in A.S.294/2012

Between:
Smt Rakurthi Bhavani ...Petitioner/Appellant
And:
Smt Koyalkar Lakshmibai (died) and another ...Respondents

NOTICE

To,
R-9: Smt Javalpuri Janaki,
W/o Govind, aged 46 years,
house wife, Aswapuram,
Kamma District, Telengana State
R-10: Smt Koyalkar Raja Kumari,
W/o Sandheep,aged 33 years,
R/at Simhadhpuram,Visakhapatnam.

Whereas the above named Petitioner/Appellant has filed the above two I.A.1102/2019 and I.A.1103/2023 against you to set aside the Abetment order and Legal Heir Petitions respectively. You are hereby summoned to appear in the Court in person or by a Pleader duly instructed and able to answer all material question relating to the said IAs on the day to **24-08-2023 at 10:30 AM** in the forenoon and to answer the claim and at day fixed for your appearance for the final disposal of the said IAs. Take notice that in default of your appearance on that day and hour before mentioned, the IAs will be heard and determined in your absence.

Smt. C.Uma Devi
M.Venkata Ramana
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE CUM SPECIAL JUDGE FOR TRIAL SC, ST (POA) CASES AT: VISAKHAPATNAM
I.A.859/2022 in A.S.259/2018

Between:
M. Malathi (D) & Another .....Petitioners/Appellants
And:
Maddugari Kotilinga Sai & others .....Respondents

Summons/Notice to Proposed Respondents No.7 & 8:
R-7: Smt. Jampa Rama,
W/o. Sri J. Mallikarjuna Rao,
Jampavari Street, Anakapalli,
Visakhapatnam District.
R-8: Smt. Hemalatha Yadav,
W/o. Sri Prabhakar Yadav,
5th Floor, SOMA Apartment,
KRM Colony, Visakhapatnam-13.

Please take notice that the above petition in I.A.859/2022 is filed to condone the delay in filing the application to implead you as the legal representative of deceased 3rd respondent i.e. Smt. K. Rukmini and the same stands posted to **31-08-2023** for your notice and appearance. You are hereby directed to appear on **31-08-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
KANDALA SRINIVASA RAO
KANDALA SARVESWARA SASTRY
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE CUM SPECIAL JUDGE FOR TRIAL SC, ST (POA) CASES AT: VISAKHAPATNAM
I.A.860/2022 in A.S.259/2018

Between:
M. Malathi (D) & Another .....Petitioners/Appellants
And:
Maddugari Kotilinga Sai & others .....Respondents

Summons/Notice to Proposed Respondents No.7 & 8:
R-7: Smt. Jampa Rama,
W/o. Sri J. Mallikarjuna Rao,
Jampavari Street, Anakapalli,
Visakhapatnam District.
R-8: Smt. Hemalatha Yadav,
W/o. Sri Prabhakar Yadav,
5th Floor, SOMA Apartment,
KRM Colony, Visakhapatnam-13.

Please take notice that the above petition in I.A.860/2022 is filed to set aside the abatement and file the application to implead you as the legal representative of deceased 3rd respondent i.e. Smt. K. Rukmini and the same stands posted to **31-08-2023** for your notice and appearance. You are hereby directed to appear on **31-08-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
KANDALA SRINIVASA RAO
KANDALA SARVESWARA SASTRY
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE CUM SPECIAL JUDGE FOR TRIAL SC, ST (POA) CASES AT: VISAKHAPATNAM
I.A.861/2022 in A.S.259/2018

Between:
M. Malathi (D) & Another .....Petitioners/Appellants
And:
Maddugari Kotilinga Sai & others .....Respondents

Summons/Notice to Proposed Respondents No.7 & 8:
R-7: Smt. Jampa Rama,
W/o. Sri J. Mallikarjuna Rao,
Jampavari Street, Anakapalli,
Visakhapatnam District.
R-8: Smt. Hemalatha Yadav,
W/o. Sri Prabhakar Yadav,
5th Floor, SOMA Apartment,
KRM Colony, Visakhapatnam-13.

Please take notice that the above petition in I.A.861/2022 is filed to implead you as the legal representative of deceased 3rd respondent i.e. Smt. K. Rukmini and the same stands posted to **31-08-2023** for your notice and appearance. You are hereby directed to appear on **31-08-2023** before the Hon'ble Court by **10:30 A.M** either in person or through duly instructed Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
KANDALA SRINIVASA RAO
KANDALA SARVESWARA SASTRY
Advocates, Visakhapatnam.

BEFORE THE HONOURABLE II ADDL. JUNIOR CIVIL JUDGE VISAKHAPATNAM
I.A. 372 OF 2023 in O.S. No. 1524 OF 2022

Between:
Kanuri Venkata Satya Krishna Chitanya ...Plaintiff
And:
1. Dola Venkata Ramana
2. Dola Laksmi ...Defendants

NOITCE / SUMMONS

To,
1. Dola Venkata Ramana,
S/o. Late Chandrayya,
Tech (Painter) II,
Emp.No. 53120144679, Mechanical Department, East Coast Railways,
Visakhapatnam Residing at
D.No. 16-138, SC Colony,
Old Gopalapatnam, Visakhapatnam.
2. Dola Laksmi,
W/o. Venkata Ramana,
Res. at D.No. 16-138, SC Colony,
Old Gopalapatnam, Visakhapatnam.

Whereas, KANURI VENKATA SATYA KRISHNA CHITANYA has instituted a suit against you for realisation of certain amount together with subsequent interest and costs. You are hereby summoned to appear on 22nd September 2023 at 10-30 A.M. before the Honourable Court in person or by pleader duly instructed and if you fail to appear, the matter will b decided in your absence.

K.DEMUDU (Babu)
Advocate
Maharani Street,
Marripalem, Visakhapatnam.
Cell : 99480 90824

కొండను కబ్జా చేస్తే సహించేది లేదు : కోరాడ

ప్రజాశక్తి -ఆనందపురం : ప్రభుత్వ భూములను కారు చౌకగా కాజేసి, కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు హెచ్చరించారు. ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్1లో చుక్క కొండను ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె పేరిట కారు చౌకగా కాజేసే ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం ఆధ్వర్యాన గ్రామస్తులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చుక్కకొండపై లక్ష్మీ నరసింహస్వామి పాదాలు ఉన్నాయని పురాణాల ద్వారా తెలుస్తుందని, అటువంటి కొండను వైసిపి అనకొండ విజయసాయిరెడ్డి మింగేయాలని చూస్తోందని ఆరోపించారు. ఆయన కుమార్తె నేహారెడ్డి పేరు మీద ఇంటర్నేషనల్ విద్యాసంస్థ కట్టుకునేందుకు లీజు పేరుతో కబ్జా చేసే ప్రయత్నంలో ఉన్నారని తెలిపారు. సుమారు రూ.300 కోట్ల విలువైన భూమిని వైసిపి ప్రభుత్వం కారు చౌకగా ఎకరాకు రూ.17 లక్షల రేటు నిర్ణయించి 150 ఎకరాలను అన్యాక్రాంతం చేయడానికి చూస్తోందన్నారు. భీమిలి నియోజకవర్గంలో కొండలు, గుట్టలు, ఎర్రమట్టి దిబ్బలు కబ్జాలకు గురైతుంటే స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కనీసం స్పందించడాన్ని చూస్తే ఆయన హస్తం కూడా ఉండి ఉంటుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గనిరెడ్డి స్వామినాయుడు, మీసాల సత్యనారాయణ, బొద్దాపు శ్రీనివాస, తాట్రాజ్ అప్పారావు, అంగటి రాము, గుండు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

తర్లువాడ చుక్క కొండ వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

నేరాలు ఘోరాలు

ప్రియునితో కలిసి భర్త హత్య

- ప్రమాదంగా చిత్రీకరించేందుకు భార్య యత్నం

ప్రజాశక్తి - గొలుగొండ : ప్రియుడితో కలిసి భర్తను హతమార్చి, బైక్ ప్రమాదంగా చిత్రీకరించిన భార్య ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దైవదర్శనానికి భర్తతో కలిసి వెళ్లి, తిరుగు ప్రయాణంలో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సమాచారం. సేకరించిన వివరాల ప్రకారం, గొలుగొండ మండలం కొత్తమల్లంపేట గ్రామానికి చెందిన గొల్లు జానకికి, అదే గ్రామానికి చెందిన గుడివాడ వరహాలబాబుకు పదేళ్లక్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఇదిలా ఉండగా ఇదే మండలం పాతకేడిపేట గ్రామానికి చెందిన మరొక యువకుడితో జానకి అక్రమ సంబంధం నడుపుతున్నట్లుగా తెలిసింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం తాండవ సమీపంలో అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లాలని భర్త వరహాలబాబుపై ఒత్తిడి తెచ్చిన జానకి, బైక్‌పై వెళ్లి దర్శనం అనంతరం తాండవ నుంచి జోగుంపేట వచ్చే రహదారి గుండా వస్తూ, ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. అయితే జరిగిన సంఘటనను ప్రమాదంగా నమ్మించేందుకు మృతుడి భార్య పలువురికి ఫోన్ చేసి వెంకట్రాపురం సమీపంలో తమకు బైక్ యాక్సిడెంట్ జరిగిందని, ఈ ప్రమాదంలో తన భర్త చనిపోయాడంటూ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. గొలుగొండ పోలీసులు కూడా తొలుత దీన్ని బైక్ ప్రమాదంగానే భావించారు. అయితే మృతుడి బంధువులు జరిగిన సంఘటనపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో సోమవారం రాత్రికి ఇది బైక్ ప్రమాదం కాదని, ప్రియుడితో కలిసి భార్యే భర్తను హత్య చేసినట్టుగా నిర్ధారణ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు మృతుని భార్యను, ఆమె ప్రియుడిని పోలీసులు అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ వాసి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -ములగాడ : మల్కాపురం ప్రకాష్ నగర్ ఏడు గుడుల కూడలి వద్ద ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం జరిగిన ఈ ఘటనపై మల్కాపురం పోలీసుల కథనం ప్రకారం...ఉత్తరప్రదేశ్ ఖుషినగర్ ఖేసరి గిద్ద ప్రాంతానికి చెందిన మంటు రాయ్ (29) ఎల్ అండ్ టిలో విధులు నిర్వహిస్తూ మల్కాపురం ఏడుగుడుల ప్రాంతంలో నివాసముంటున్నాడు. ఈ నెల 19వ తేదీ నుంచి మనిషి కనబడకపోవడం, గది నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు మల్కాపురం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని మంటు రాయ్ (29) మృతి చెందినట్లు గుర్తించారు. మృతుని ముందు మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. సిఐ జిడి బాబు పర్యవేక్షణలో ఎస్ఐ దేవుడమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

21 కిలోల గంజాయి పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి -చీడికాడ : గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ పి.రామారావు తెలిపారు నిందితుల నుంచి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు చీడికాడ మండలం అప్పలరాజుపురం గ్రామ శివారులో సోమవారం సాయంత్రం 6 గంటలకు పోలీసులు తనిఖీలు చేస్తుండగా, ముగ్గురు సంచులలో తరలిస్తున్న గంజాయితో పట్టుబడ్డారు. సత్యసాయి జిల్లాకు చెందిన శ్రీనివాసులు,ముత్యాలు, అల్లూరి జిల్లా పాడేరుకు చెందిన ధర్మరాజు అనే ముగ్గురు వ్యక్తుల నుంచి 21కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని, అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రామారావు తెలిపారు.

అనారోగ్యంతో సిఐటియు నాయకుడు మృతి

ప్రజాశక్తి -తగరపువలస : సిఐటియు భీమిలి జోన్ కమిటీ సభ్యులు కానూరి ఈశ్వరరావు (73) అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం ఇంటివద్దనే మృతి చెందారు. గత కొద్ది రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈశ్వరరావు భౌతికకాయాన్ని సిఐటియు జోన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎస్ఎన్.మూర్తి, రవ్వ నరసింగరావు, ఎస్.అప్పలనాయుడు తదితరులు సందర్శించారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. చిట్టివలస జ్యూట్ మిల్లు సమస్యలపై జరిగే అనేక పోరాటాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారని యూనియన్ నాయకులు గుర్తుచేశారు. ప్రజానాట్య మండలి కళాకారునిగా కళాకారుల అభిమానాన్ని చూరగొన్నారు.

'జనసేనకు ఆదరణ'

ప్రజాశక్తి -పద్మనాభం : జనసేన పార్టీకి రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని నియోజకవర్గ పార్టీ ప్రచార సమన్వయకర్త చంద్రరావు అన్నారు. మండలంలోని పోరాడ గ్రామంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీ విధివిధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్ఎన్.నాయుడు, శేఖర్, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

గోతులు పూడ్చాలి

ప్రజాశక్తి -తగరపువలస : తాగు నీటి సరఫరాలో భాగంగా పైపు లైన్ల మరమ్మతులు నిమిత్తం పలు చోట్ల తవ్వుతున్న గోతులను త్వరితగతిన పూడ్చాలని జివిఎంసి ఒకటో జోన్ ఇంజినీరింగ్ అధికారులను టిడిపి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి పిట్ట సురేష్ కోరారు. కొండపేట ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద, గణేష్ సినిమా థియేటర్‌కు వెళ్లే మార్గంలో, ఇలా మరికొన్ని ప్రాంతాల్లో తరచూ తాగునీరు సరఫరా పైపు లైన్లు మరమ్మతులకు గురవుతున్నాయని తెలిపారు. తాగు నీరు వృథాగా పోతున్న సమయంలో స్థానికులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారుల రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వీటిని మరమ్మతు చేసే క్రమంలో తవ్వుతున్న గో తులను వెంటనే పూడ్చాలని కోరారు.

'బిఎల్ఒలు ప్రతి కాలనీకి వెళ్లాలి'

చంద్రరావు

ప్రజాశక్తి - భీమునిపట్నం, పిఎం.పాలెం : ఓటరు సర్వేలో భాగంగా బిఎల్ఒలు ప్రతి కాలనీకి వెళ్లాలని జనసేన నియోజక వర్గ నాయకులు ఇవిఎస్ చంద్రరావు కోరారు. ఎన్నికల కమిషన్ విధించిన గడువు ఈ నెల 23వ తేదీతో ముగియనుండగా, ఇప్పటి వరకు మధురవాడ, పిఎం.పాలెం, ఎండాడ, సాగర్‌నగర్, కొమ్మాది తదితర ప్రాంతాల్లో అనేక కాలనీలు, అపార్ట్‌మెంట్లలో బిఎల్ఒలు పర్యటించలేదని తెలిపారు. అర్హత గల వారందరికీ ఓటు హక్కు కల్పించాలని, ఇందుకు గడువు మరో 15 రోజులు పెంచాలని సంబంధిత అధికారులను కోరారు.

దేశాన్ని కాపాడాలని సిపిఐ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -మధురవాడ : వైసిపి రాక్షస, రౌడీ పాలన నుంచి రాష్ట్రాన్ని, బిజెపి మతోన్మాద పాలన నుంచి దేశాన్ని కాపాడాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యాన మంగళవారం మల్లయ్యపాలెం, అయోధ్యనగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ, కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటుపరం చేస్తోందన్నారు. ప్రజలను మతం పేరుతో విభజిస్తూ విధ్వంసం సృష్టిస్తోందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపిని, కేంద్రంలో బిజెపిని ఓడించి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా పార్టీ కార్యదర్శి వి.సత్యనారాయణ, జి.వేలంగిరావు, ఎన్.త్రినాధ్, కె.చిన్న, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయవంతం కావాలని ర్యాలీ

ప్రజాశక్తి-యంత్రాంగం :

ఆనందపురం : ఇస్రో ప్రతిష్టాత్మకంగా ప్రయోగించిన చంద్రయాన్ - 3 బుధవారం చంద్రునిపై ల్యాండ్ అయ్యే కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ ఆనందపురం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జయహో ఇస్రో అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేకాధికారి చంద్రకళ మాట్లాడుతూ, భారతదేశం చంద్రుని వైపు చూస్తే.. ప్రపంచం భారత్ వైపు చూస్తోందని అన్నారు.

భీమునిపట్నం : స్థానిక కెజిబివి విద్యార్థినులు మంగళవారం ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు

చురుగ్గా కృష్ణాపురం కాలువ పనులు

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం సాగునీటి కాలువ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను సర్పంచ్ మొకర భవాని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కాలువ పూడికతీత పనులు ఏటా చేస్తున్నట్లు తెలిపారు. ఎనిమిది కిలోమీటర్లు పొడవు ఉన్న ఈ కాలువ పనులు మరో రెండు రోజుల్లో పూర్తికానున్నాయని చెప్పారు. గంగమ్మ తల్లి పూజ చేసి నీరు విడుదల చేస్తామని తెలిపారు. ఈ కాలువ ద్వారా వచ్చిన నీటితో 1600 ఎకరాల భూమి సాగు అవుతుందని చెప్పారు. పొట్నూరు, వికె.పాలెం, అర్చకులపాలెం, ఇసుకలపాలెం, పద్మనాభం, కృష్ణాపురం గ్రామాల రైతులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నడవడానికి మొకర అప్పలనాయుడు సేవలందించారని తెలిపారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి -ఆనందపురం : రైతులు తప్పనిసరిగా పంట వివరాలు నమోదు (ఈ - క్రాప్) చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సంధ్యారత్న ప్రభ కోరారు. వ్యవసాయానికి సంబంధించిన ప్రోత్సాహకాలు, లబ్ధి పొందాలన్నా ఈ - క్రాప్ తప్పనిసరిగా చేయించాలన్నారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వరి నాట్లు వేసిన రైతులందరూ తమ ఆధార్ కార్డు, భూ హక్కు పత్రాలతో రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్‌బికెలకు ధాన్యం విక్రయించాలన్నా, పంట నష్ట పరిహారం పొందాలన్నా, రైతు బజారు కార్డులు పొందాలన్నా ఈ - క్రాప్ నమోదు తప్పనిసరి అన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన

ప్రజాశక్తి -పిఎం పాలెం : జివిఎంసి ఆరో వార్డు పరిధి పిఎం.పాలెం సమీపంలో భీమిలి టిడిపి ఇంఛార్జి కోరాడ రాజబాబు నాయకత్వంలో వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన ఓటర్ల జాబితా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ, రెండు రోజులు గడువు పెంచిన సందర్భంగా మిగిలిన ఓటర్లను కూడా సంప్రదించాలని, కొత్తగా అర్హులను నమోదుచేస్తూ, ఎక్కడైనా దొంగ ఓట్లు ఉంటే వెంటనే వాటిని తొలగించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరె గురునాథ్, కె.సర్వ దేవుళ్ళు, నాగేశ్వరరావు, పెంటకోట బబ్బేలు, బల్ల బలరామమూర్తి, పోతిన గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో మేరా మట్టి - మేరా దేశ్

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యాన గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) ఆవరణలో మేరా మట్టి-మేరా దేశ్ నినాదంతో వనసంరక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. దేశం కోసం అసువులు బాసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు జన్మభూమి పట్ల యువతలో ప్రేమాభిమానాలను పెంచడానికి, స్ఫూర్తిని నింపడానికి నిర్దేశించిన "మేరీ మట్టి మేరా దేశ్" కార్యక్రమ ప్రాధాన్యతను తెలుపుతూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిమ్సర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోతి పద్మజ, డాక్టర్ స్వరూప్ చంద భన్సాలి, డాక్టర్ వి.భరద్వాజ్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి గాజువాక : విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్‌ఎఫ్‌ఐ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన 'విద్యార్థి సంఘర్షణ సైకిల్ యాత్ర' మంగళవారం గాజువాక చేరుకుంది. గాజువాక ప్రాంతంలోని హాస్టళ్లను ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సందర్శించారు. అనంతరం కొత్తగాజువాక నుంచి పాత గాజువాక జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాత గాజువాక జంక్షన్‌లో బహిరంగ సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ యాత్రలు చేస్తూ తమకు అధికారం కట్టబెట్టాలని అడుగుతున్నాయి తప్ప విద్యార్థులకు ఏం చేస్తామన్నది ఎవరూ ప్రకటించడంలేదన్నారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీలు ఏర్పాటుపై మాట్లాడటంలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఇంటిలో ఒకరికి మాత్రమే వేస్తున్నారన్నారు. నాడు -నేడు పేరుతో పాఠశాలకు మరమ్మతులు చేసి ఇప్పుడు వాటిని మూసివేసారని తెలిపారు. కాంట్రాక్టర్లకు అప్పనంగా డబ్బు దోచిపెట్టారని విమర్శించారు.

ఎస్‌ఎఫ్‌ఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు మాట్లాడుతూ, విశాఖ జిల్లాలో ఎస్సీ, బీసీ, ఎస్టీ పేద విద్యార్థులకు 38 హాస్టళ్లు ఉన్నాయని, వాటిలో 20 అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని తెలిపారు. వీటిలో సరిపడా బాత్రూములు, తాగునీరు, కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుంటే హాస్టల్ విద్యార్థులకు రోజుకు రూ.45 కేటాయించారని, అర్ధాకలితో విద్యార్థులు ఏమి చదువుతారని ప్రశ్నించారు. మెస్ ఛార్జీలు కనీసం రూ.3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా గర్ల్స్ కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ పల్లవి మాట్లాడుతూ, ప్రభుత్వాలు తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని తెలిపారు. విద్యను వ్యాపారమయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పి.సూర్య ఎం.శశి, డి.దుర్గ, పి.రాము, గుణ, కౌశిక్, హర్షిత్, తులసి, తేజశ్రీ, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్

బిసి రోడ్డులో భద్రతా చర్యలు మెరుగుపరచాలని వినతి

ప్రజాశక్తి -గాజువాక : బాల చెరువు గేటు రహదారిలో భద్రతాచర్యలు తక్షణమే మెరుగు పరచాలని ఎస్‌ఇడి విభాగం జనరల్ మేనేజర్ సత్యనారాయణరాజుకు మంగళవారం స్టీల్ సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. స్టీల్ ప్లాంటులో విధులు నిర్వహించేందుకు ప్రతిరోజూ వేలాదిమంది ఉద్యోగులు, కార్మికులు బిసి గేట్ రహదారిని వినియోగిస్తుంటారని తెలిపారు. రహదారి మొత్తం గుంతలు, రోడ్డుపై పశువుల సంచారం, లైట్లు సరిగ్గా వెలగకపోవడం వల్ల ఆ మార్గంలో ప్రయాణించే ఉద్యోగులు, కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ రహదారుల్లో హోమ్ గార్డులను నియమించాలని, పశు సంచారాన్ని నిరోధించాలని, లైటింగ్ మెరుగుపరచాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, గంట్యాడ కమిటీ నాయకులు పాల అప్పలరెడ్డి, యు.వెంకటేశ్వర రావు, యు.మరిడయ్య, కె.సత్యనారాయణ, డి.కృష్ణమూర్తి, కారె నూకరాజు, వెంకటరావు, పిజికె.రాజు తదితరులు ఉన్నారు.

నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు పరిధి వేపగుంట జోనల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఊరుకుటి రాజు మాట్లాడుతూ, బైక్ ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమన్నారు. శాంతియుతంగా బైక్ ర్యాలీ చేసే హక్కు లేదా అని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. సెమీ స్కిల్డ్ వర్కర్లకు కనీస వేతనాలు రూ.18 వేలుకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వైభవంగా నర్సింగబిల్లి అమ్మవారి పండగ

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు పరిధి నాయుడుతోట దరి రవినగర్ ప్రాంతంలో నర్సింగబిల్లి అమ్మవారి పండగను ఆలయ కమిటీ ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. ఎమ్మెల్యే అదీప్‌రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటుచేశారు. నాయుడుతోటలో నాగిశెట్టి నాగరాజు ఆధ్వర్యాన ప్రసాదం వితరణ చేపట్టారు.

నెబ్యులైజర్లను అందజేస్తున్న రమణారెడ్డి తదితరులు

ఆరోగ్య కేంద్రానికి పిబిఆర్ ట్రస్టు సాయం

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు పులి భూలోకరెడ్డి జ్ఞాపకార్థం పిబిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన వారి కుమారులు పెదగంట్యాడ ఆరోగ్య కేంద్రానికి నెబ్యులైజర్లు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉక్కు నిర్వాసిత నాయకులు పులి వెంకటరమణారెడ్డి, పులి శ్రీరామ రెడ్డి, 75 వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, పులి సురేష్‌రెడ్డి, డాక్టర్ రమేష్ బాబు, స్టాఫ్ నర్స్ సుజాత, పిట్ట కుంచారావు, నీలాపు అప్పలరెడ్డి, దొమ్మేటి పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు డిమాండ్ చేశారు. భీమిలిలో స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ పరిధిలో సుమారు వంద ఎకరాల విస్తీర్ణం గల కొండ ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. పర్యావరణ పరిరక్షణకు దోహద పడే కొండలను కొంత మంది అధికార పార్టీ నేతలు ఆక్రమిస్తుండడం అన్యాయమని ఖండించారు.

ప్రజా ఉద్యమకారుడు గద్దర్

గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ గంగారావు తదితరులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : తన జీవితాంతం ప్రజా ఉద్యమకారుడుగా, ప్రజావాణిగా, కాలికి గజ్జె కట్టి ఆడిన గద్దర్ లేని లోటు తీరనిదని 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అన్నారు. ప్రజానాట్యమండలి, సాహితీ స్రవంతి ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్ సిఐటియు కార్యాలయంలో 'స్వర నీరాజనం' పేరుతో గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ముఖ్యఅతిథిగా గంగారావు హాజరై ప్రసంగించారు. కళ కళ కోసం కాదు.. కళ ప్రజల కోసం.. అన్న స్ఫూర్తిని గద్దర్ కలిగించారని అన్నారు. సమస్యలపై ప్రజలను మేల్కొలిపి, పోరాడే ప్రజలకు అండగా గద్దర్ ఉండేవారని కొనియాడారు.

ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ, ప్రశ్నించేతత్వంపై ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్న సమయంలో గద్దర్ లేకపోవడం ప్రగతిశీల శక్తులకు తీరని లోటు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మనువాద భావజాలాన్ని తూర్పారబడుతూ గద్దర్ అనేక పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ, ఉక్కు ఉద్యమానికి గద్దర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించారని తెలిపారు. ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కాంక్షిస్తూ పాటలు రాశారని, స్వయంగా ఉక్కు పరిరక్షణ సభకు హాజరవుతానని చెప్పారని, ఇంతలోనే మన నుంచి గద్దర్ దూరమయ్యారని విచారం వ్యక్తంచేశారు.

ఉక్కు ఉద్యోగులు చెల్లూరి సాంబమూర్తి, కెవి.రామారావు, కెవిఎన్.మూర్తి, సత్య కామ ఋషి శేషు సింగర కొండలు రచించిన కవితా సంపుటాల ప్రచురణను ఈ సందర్భంగా నాయకులు ఎన్.రామారావు, ఎం.కృష్ణారావు, సిహెచ్ నారాయణరావు తదితరులు ఆవిష్కరించారు. కవులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణార్జున, కె.సత్యనారాయణ, గౌరీశంకర్, ఆర్.శ్రీనివాస్, జి.సత్యనారాయణ, కె.సింహాచలం, అరుణ్, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 43వ వార్డు 80 అడుగుల రోడ్డు ఆర్చ్ వద్ద రూ.కోటీ 23 లక్షల 38వేలు వ్యయంతో శ్రీనివాసనగర్, నందగిరినగర్, చెక్కుడురాయి బిల్డింగ్ ప్రాంతాల్లో బిటి రోడ్లు, పలు అభివృద్ధి పనులు కోసం కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యాన మేయర్ హరివెంకట కుమారి, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కె.కె రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, వార్డుల అభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఎస్ఇ వేణుగోపాల్, ఇఇ శ్రీనివాస్, డిఇ భరణి, ఎఇ రవణమ్మ, 45వ వార్డు వైసిపి అధ్యక్షులు పైడి రమణ, నాయకులు తిరుపతిరావు, వల్లి, బైర వెంకట్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగా, ధ్యానంతో మానసిక ప్రశాంతత

ప్రజాశక్తి -గాజువాక : యోగా, ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి అన్నారు. పత్రీజీ పిరమిడ్ స్పిరుచ్వల్ ట్రస్ట్ ఆధ్వర్యాన అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని మంగళవారం పెదగంట్యాడ జివిఎంసి కల్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వయసుతో సంబంధం లేకుండా ధ్యానం చేస్తే క్రమశిక్షణతో పాటు మంచి బుద్ధి, జ్ఞానం పెరుగుతాయన్నారు. శివగణేశ్వరరావు దంపతులు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాము, ట్రస్ట్ సభ్యులు రేవతీదేవి, ఇందిరాలక్ష్మి, రత్నకుమారి, జయలక్ష్మి, సత్యవతి, మోహన్, పద్మ, సొసైటీ సభ్యులు వంశీ, పాల చినఅప్పారావు, మూర్తి పాల్గొన్నారు.

24వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు పరిధి గాంధీనగర్-2, సీతమ్మధార టిపిటి కాలనీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని, సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

భెల్‌లో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -గాజువాక : భెల్‌లో ఈ నెల 31న జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు సంబంధించి మెయిన్ గేటు వద్ద మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా పోటీచేస్తున్న వి.బాబూరావు మాట్లాడుతూ, ఐఎన్‌టియుసి, సిఐటియు, వైఎస్ఆర్‌టియుసి, ఎఐటియుసి ఫ్రంట్‌ను గెలిపించాలని కార్మికులను కోరారు. కార్మిక రంగంలో, యాజమాన్యంతో చర్చల విషయంలో చాలా అనుభవం ఉన్న తమ ఫ్రంట్‌ను గెలిపిస్తే యాజమాన్యంతో పోట్లాడి కార్మిక సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అధ్యక్షులుగా పోటీ చేస్తున్న జిటిపి ప్రకాష్ మాట్లాడుతూ, యాజమాన్యం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేసే సత్తా తమ ఫ్రంట్‌కు ఉందని, ప్రత్యర్థి ఫ్రంట్‌కు కార్మిక రంగంలో ఎటువంటి అనుభవమూ లేదని తెలిపారు. వైఎస్ఆర్‌టియుసి నాయకులు ఎన్.నవీన్‌కుమార్ మాట్లాడుతూ, బిహెచ్‌పివి రక్షణ కోసం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఎంతో కృషి చేసి భెల్‌లో విలీనం చేయించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ నాయకులు చిట్టిబాబు, ఎన్ వెంకటరావు, సీతనాయుడు, ఎస్.జగన్నాథరావు, కె.నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో బాబూరావు, జిటిపి ప్రకాష్ తదితరులు

నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలపై విస్తృత ప్రచారం

సిపిఎం జిల్లా ప్లీనంలో కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి- అనకాపల్లి

నిరుద్యోగం, అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా ఈ నెల 28 నుండి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ఆ పార్టీ శాఖలకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా ప్లీనం సమావేశం మంగళవారం స్థానిక దొడ్డి రామునాయుడు భవన్‌లో జరిగింది. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి పార్టీ పతాకావిష్కరణ చేశారు. అనంతరం డి.వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో లోకనాథం మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గద్దెనెక్కిన మొదలు కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ, పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ, ప్రజలపై భారాలు వేసి ఆదాయాలు రాబట్టాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పులకు అనుమతి ఇచ్చేదిలేదని బెదిరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలనే అత్యుత్సాహంతో అమలు చేస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. ఈ భారాలకు వ్యతిరేకంగానూ, ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, అధిక ధరలను అదుపు చేయాలని, సరసమైన ధరలకు నిత్యావసరాలు అందించాలని, కరెంట్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో ఆగస్టు 28 నుండి జరుగు కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, బి.ప్రభావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం

కార్యక్రమంలో పాల్గొన్న లా వర్సిటీ విసి శ్రీసుధ తదితరులు

న్యాయ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం అనే అంశంపై రెండు రోజులుగా ఉపన్యాసాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా న్యాయ విద్యార్థులకు ఆర్బిట్రేషన్, లిటిగేషన్ అంశాలపై కెరీర్ గైడెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ పి.శ్రీసుధ మాట్లాడుతూ డిఎస్ఎన్ఎల్‌యు కార్డ్, ముంబై సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. ఈ ఒప్పంద పత్రాలపై వర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పి.జోగినాయుడు, ముంబై సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెక్రటరీ జనరల్ నీతి సచ్‌దేవా సంతకాలు చేసినట్లు చెప్పారు. వర్తమాన ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం వృత్తిగా ఎంచుకునే విషయంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్డ్ ఫాకల్టీ కన్వీనర్ ఆర్‌వి.విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తప్పును చెప్పండి.. మంచిని అభినందించండి

ప్రజాశక్తి- అనకాపల్లి : పోలీసులు తప్పు చేస్తే వెంటనే తెలియజేయాలని, మంచి చేసినప్పుడు అభినందించాలని అనకాపల్లి డిఎస్‌పి వి.సుబ్బరాజు విలేకరులకు సూచించారు. స్థానిక వివేకానంద ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో ఉన్న మంచి చెడులను విలేకరులు స్పష్టంగా చూడగలరన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు అమలు చేస్తున్న విధానాలను పత్రికాముఖంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. డిపిఆర్‌ఓ డి.సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వం తమ శాఖ ద్వారా విలేకరులకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో పాత్రికేయులు కోయిలాడ చంద్రశేఖర్, సిహెచ్‌బిఎల్.స్వామి, ఎం రాంబాబు, జోగి నాయుడు, చింతల కిషోర్, జగదీష్, రామకోటి, మళ్ల భాస్కర్ రావు, ఆళ్ళ వెంకట అప్పారావు, ఆడారి దేవకి, మద్దాల కృష్ణారావు, వీడివి కొండలరావు, కాండ్రేగుల వెంకటరమణ, మల్ల అంజిబాబు, సాయి పోతన, వెంకట అప్పారావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలంలో అక్రమ నిర్మాణం ఆపాలని వినతి

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి పూల్‌బాగ్ రోడ్డులో ఆర్టీసీ బస్ డిపో స్థలంలో వాణిజ్య భవనాలు అనుమతులు పొందేందుకు యల్లయ్య పంట కాలువను రోడ్డుగా చూపిస్తూ అనుమతులు పొందడం పట్ల వ్యవసాయదార్ల సంఘం నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షులు భీశెట్టి కృష్ణ అప్పారావు మాట్లాడుతూ యల్లయ్య కాలువను మూసివేసి రెండువేల ఎకరాల పంట పొలాలను నాశనం చేసేందుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. పంట కాలువ స్థలం కలుపుకుని 24 మీటర్ల రోడ్డు ఉన్నట్లు ప్లానులో మోసపూరితంగా చూపించి లీజుదారులు అనుమతులు పొందారని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలను ఆపాలని కోరారు.

బీసీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఆళ్ల

ప్రజాశక్తి-అనకాపల్లి : జ్యోతిరావు పూలే బీసీ అసోసియేషన్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా ఆళ్ల నాగేశ్వరరావుని నియమిస్తూ ఏపి బీసీ అసోసియేషన్ రాష్ట్ర ఇన్‌ఛార్జి ఆడారి కుమారస్వామి నియామక ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. తక్షణమే నియామకం అమల్లోకి వస్తుందన్నారు. బీసీ హక్కులపై బీసీ సమస్యలపై నిరంతరం పోరాడాలని ఆదేశించారు. ఆళ్ల నాగేశ్వరరావు నియామకం పట్ల సంఘం నాయకులు పండూరి గణేష్ బాబు, పి సోమశేఖర్ పట్నాయక్, కొమ్మోజు రమేష్, కొణతాల మురళీకృష్ణ, బొడ్డేడ అప్పారావు, బొడ్డేడ శివ తదితరులు హర్షం తెలియజేశారు.

అప్రకటిత విద్యుత్ కోతతో ఇబ్బందులు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం సెక్షన్ పరిధిలో సోమవారం రాత్రి 7.30 గంటల నుండి రాత్రి 11 వరకు ఎటువంటి సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలుపుదల చేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దోమలు బెడద ఎక్కువగా ఉండడంతో నానా అవస్థలు పడ్డారు. విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడింది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు అనధికార విద్యుత్ కోతలు పెట్టొద్దని మండల ప్రజలు కోరుతున్నారు.

భూ యజమాని ఆధార్‌ని లింక్ చేయాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : రెవెన్యూ శాఖకు చెందిన మీ భూమి పోర్టల్ నందు (ఐబి) భూమి యజమాని ఆధార్‌ని సీడింగ్ (లింక్) చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది రైతులు వారి భూములను రెవెన్యూ శాఖకు చెందిన మీ భూమి పోర్టల్ నందు (ఐబి) భూమి యజమాని ఆధార్‌ని సీడింగ్ (లింక్) చేయకపోవుట వలన, తప్పుగా వేరొకరి ఆధార్ నెంబర్‌ను లింక్ చేయటం వలన సుమారు 1578 మంది రైతులకు పిఎం కిసాన్ నిధులు విడుదల స్తంభించాయని తెలిపారు. అనకాపల్లి మండలంలో 404, మునగపాక 285, కసింకోట 403,సబ్బవరం 243, పరవాడ 243 వెరసి మొత్తం 1578 మంది రైతులు ఉన్నారన్నారు. పైన తెలిపిన లబ్ధిదారుల జాబితా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారుల వద్ద, రైతు భరోసా కేంద్రాల సహాయకుల వద్ద లభ్యమవుతాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు గ్రామ సచివాలయాలకు వారి పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డులను ఒరిజినల్, జిరాక్స్ కాపీలను తీసుకెళ్లి ఆధార్ సీడింగ్ చేసుకొని ఆ వివరాలను రైతు భరోసా కేంద్ర సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సీడింగ్ కార్యక్రమం ఈనెలాఖరులోగా పూర్తి చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ ల్యాండ్ సీడింగ్‌కు సంబంధించి వివరాల కొరకు మండల తహశీల్దార్, వ్యవసాయాధికారిని సంప్రదించాలని సూచించారు.

రాజకీయాలు కాదు సిద్ధాంతాలే ముఖ్యం

ప్రజాశక్తి- అనకాపల్లి : గత మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో తాను నమ్మిన సిద్ధాంతాలే ముఖ్యంగా పనిచేస్తూ ఆయా పార్టీల అభ్యర్థుల విజయానికి కృషి చేసినట్లు ఏపి ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు ఛైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక రింగ్ రోడ్‌లో వైసిపి కార్యాలయంలో మంగళవారం వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాజకీయాల్లో తాను వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎప్పుడు పాకులాడలేదన్నారు. తాను ఎన్నిసార్లు ఎన్నికల్లో ఓటమిపాలు చెందినా తనను నమ్మి వెన్నంటి ఉండిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా దిలీప్ కుమార్‌ను బొడ్డేడ ప్రసాద్, కలగా గున్నయ్య నాయుడు, డాక్టర్ జి రామ్మూర్తి దుస్సాలులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ ఛైర్మన్ మలసాల కిషోర్, ఏవి రత్నకుమారి, సూరిశెట్టి రమణ అప్పారావు, జాజుల రమేష్, పలక రాము, గొల్లవిల్లి శ్రీనివాసరావు, తుమ్మపాల సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, పెద్దిశెట్టి గోవింద, ఆళ్ల నాగేశ్వరరావు, గైపూరి రాజు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి -దేవరాపల్లి : మండలంలోని ఎం.అలమండ పాలకేంద్రం వద్ద మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో, శ్రీసత్యసాయి సేవా సమితి, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరంలో 78 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 33 మందిని కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోతల పాత్రుడునాయుడు, శంకర్ ఫౌండేషన్ సిబ్బంది హరిచందన, ఎం.అరుణ్ కుమార్, గంగమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ మారణకాండపై నిరసన ర్యాలీ

పోలీసులకు వినతిపత్రం ఇస్తున్న పలు సంఘాల ప్రతినిధులు

ప్రజాశక్తి - కశింకోట

మణిపూర్‌లో జరిగిన మారణకాండకు నిరసనగా మండల కేంద్రంలో మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని చర్చిలు, ప్రజా సంఘాలు, సిపిఎం, సిపిఐ పార్టీలు, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), దళిత సంఘాల ఆధ్వర్యాన ఈ ర్యాలీ చేపట్టారు. అనంతరం కసింకోట పోలీస్ స్టేషన్‌లోనూ, తహశీల్దార్ కార్యాలయంలోనూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మూడున్నర నెలలుగా సాగుతున్న నరమేధానికి దానికి మూల కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో మత సామరస్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమన్నారు. ఇటువంటి దుర్మార్గంపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకునేంత వరకు కేంద్రంలోని బిజెపి సర్కారుగాని, మణిపూర్ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర ప్రభుత్వంగాని పట్టించుకోలేదన్నారు. మణిపూర్‌లో విధ్వంసానికి గురైన చర్చలను మరల ప్రభుత్వమే పునర్నిర్మాణం చేయాలని, కుకీ గిరిజనులను ఆదుకోవాలని కోరారు. ఈ మారణకాండలో బలైన వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి.బెనర్జీ కుమార్, కార్యదర్శి కె.ప్రేమ్‌కుమార్, సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా నాయకులు ఆర్.దొరబాబు పాస్టర్ దయానంద్, ఐద్వా జిల్లా నాయకురాలు డి.డి.వరలక్ష్మి, ఎస్సి సంఘం అధ్యక్షులు పి.కామరాజు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధిత గ్రామాల్లో సత్వర చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కిడ్నీతో పలువురు బాధపడుతున్నారని, వైద్య ఆరోగ్యశాఖ దీనిపై దృష్టి సారించి నివారణ చర్యలు చేపట్టాలని అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు మంగళవారం జరిగిన జెడ్‌పి సమావేశంలో ప్రస్తావించారు. అనకాపల్లి మండలానికి చెందిన రోడ్లు, ఆరోగ్య సమస్యలపై మాట్లాడారు. ఈ సమస్యలపై గత సమావేశాల్లోనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నేటికీ పరిష్కారం కాలేదని, తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

జెడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సూరిబాబు

అంగన్వాడీ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం డివిజన్లలో ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఈనెల 14 నాటికి ఏర్పడ్డ అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కె.అనంతలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్, కమ్యూనల్ రోస్టర్ అనుసరించి ఐసిడిఎస్ ప్రాజెక్టును ఒక యూనిట్‌గా పరిగణించి సంబంధిత కేటగిరీ అభ్యర్థులతో భర్తీ చేయుటకు, అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఎలమంచిలిలో 9, సబ్బవరం, గొలుగొండ, రావికమతం మండలాల్లో 5 చొప్పున, అనకాపల్లి, నక్కపల్లిలో 3 చొప్పున, వి.మాడుగులలో 2 పోస్టులకు దరఖాస్తులు కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది జూలై 1 నాటికి 21-35 ఏళ్ల లోపు వయస్సు ఉండి, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని పేర్కొన్నారు. వితంతువులు, అనాథలు, వికలాంగులకు వెయిటేజ్ మార్కులు ఉంటాయన్నారు. అభ్యర్థులు స్థానిక గ్రామ నివాసులై వివాహిత స్త్రీ అభ్యర్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జతపరిచి దరఖాస్తులను ఈనెల 23 నుండి 29వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి వారి కార్యాలయానికి పంపించాలని కోరారు. అర్హత పొందిన వారు కాల్ లెటర్‌లో పొందుపరిచిన తేదీనాడు నిర్దేశిత ప్రదేశంలో ఎంపిక కమిటీ మౌఖిక పరీక్షకు హాజరవలసి ఉంటుందని, వివరాలకు వారి పరిధిలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖ, అనకాపల్లి
బుధవారం 23 ఆగస్టు 2023

అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

ప్రజాశక్తి-చోడవరం

'నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చాం. ఈ మూడింటిని అనుకున్న స్థాయిలో చేయగలిగాం' అని ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ధర్మశ్రీ పలు అంశాలు తెలియజేశారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... చోడవరం నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.158 కోట్లు నిధులు మంజూరు చేయించి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తున్నాం. రూ.200 కోట్లతో నర్సీపట్నం నియోజకవర్గం బొడ్డేపల్లి నుండి గంధవరం వరకు ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. మండల కేంద్రాల నుండి గ్రామాలకు అనుసంధానమయ్యే రోడ్ల కోసం పంచాయతీరాజ్ నిధులు నుండి రూ.40 కోట్లు ఖర్చు చేశాం. వీటితో గవరవరం, లక్ష్మీపురం, పిఎస్.పేట, రాయపురాజుపేట, అంకుపాలెం, భోగాపురం, కట్టబంద, కె.నాయుడుపాలెం రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.32 కోట్లతో బుచ్చయ్యపేట మండలం బంగారం మెట్ట- కశింకోట రోడ్డును అభివృద్ధి చేశాం. చోడవరంలో పీజీ కాలేజీ ఏర్పాటు చేశాం.

చోడవరం మండలం జన్నవరం వద్ద నిర్మించే జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలకు రూ.35 కోట్లు మంజూరు చేయించాం. చోడవరం మండలం వెంకన్నపాలెంలో నిర్మించే పాలిటెక్నిక్ కళాశాలకు రూ.9.75 కోట్లు నిధులు మంజూరయ్యాయి. రూ.86 కోట్లతో సచివాలయాల నిర్మాణం, రూ.180 కోట్లతో నాడు-నేడు పనులు నియోజకవర్గం పరిధిలో జరిగాయి. నియోజకవర్గ

పిఎస్.పేట రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ (ఫైల్ ఫొటో)

నాలుగు మండలాల్లో జగనన్న ఇళ్లు 12,000 మంజూరుకాగా, వీటిలో 6,700 ఇళ్ల నిర్మాణం జరుగుతున్నాయి. గతంలో రూ.140 కోట్ల అప్పుల్లో ఉన్న గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రస్తుతం రూ.40 కోట్ల అప్పుకు తగ్గించాం. ప్రభుత్వం ద్వారా వివిధ రూపాల్లో రూ.80 కోట్లు నిధులు తీసుకురావడం జరిగింది. సంక్షేమం ద్వారా నియోజకవర్గంలో రూ.1840 కోట్లు ఇప్పటివరకు లబ్ధిదారుల అకౌంట్లలో ప్రభుత్వం నగదు బదిలీ చేసింది. గడపగడపకు మన ప్రభుత్వం, ఎంపీ నిధులు రూ.20 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేశాం. కేంద్రీయ విద్యాలయం, తుని నుండి సబ్బవరం వరకు హైవే రహదారి ఏర్పాటుకు సర్వే చేపట్టి ప్రభుత్వం రూ.2,100 కోట్లు ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. నియోజకవర్గంలో మెట్ట ప్రాంత బుచ్చయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలను పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం శ్రమిస్తున్నాం. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో పారిశ్రామికరణ జరిగితే యువతకు ఉపాధితో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ధర్మశ్రీ చెప్పారు.

గ్రామ సమగ్రాభివృద్ధే ధ్యేయం

లంకవానిపాలెం సర్పంచి వేచలపు దొరబాబు

ప్రజాశక్తి - కె.కోటపాడు : గ్రామ సమగ్రాభివృద్ధికి అహర్నిశలూ తాను కృషి చేస్తున్నట్లు మండలంలోని లంకవానిపాలెం సర్పంచి వేచలాపు దొరబాబు తెలిపారు. ఇప్పటికే అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు తయారు చేసి అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓసారి ఆయన ప్రస్థానాన్ని పరికించి చూస్తే.. జన్మనిచ్చిన తల్లికి, కన్న ఊరుకు మేలు చేయాలన్న దక్పథంతో ఆయన సర్పంచి అవకముందు, అయిన తరువాత అహర్నిశలూ పని చేస్తున్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత మరింత జోరు పెంచారు. మండలానికి చిట్టచివర గ్రామం అయినందున ఆ గ్రామం గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. నేడు దొరబాబు కృషితో మండలంలోని 32 పంచాయతీలలో లంకవానిపాలెం అభివృద్ధి విషయంలో ప్రథమ స్థానంలో నిలుస్తోంది. ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన బంగారమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతుగా దొరబాబు రూ.లక్ష అందజేశారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన శ్మశాన వాటికకు రూ.లక్షా 20 వేలు ఇచ్చారు. లంకవానిపాలెం గ్రామం సమీపాన ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.40 వేలతో 50 కుర్చీలు, రూ.80 వేలతో రెండు ఏసీలు, రోగుల విశ్రాంతి కోసం రూ.50 వేలతో షెడ్డు ఏర్పాటు చేసి అందజేశారు. గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బురిడీ త్రిమూర్తులుకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో రామాలయం మరమ్మతుకు రూ.5 లక్షలు, పైడిమాంబ ఆలయ నిర్మాణానికి రూ.లక్ష అందజేశారు.

దీక్షల అగ్రహారం గ్రామంలో రూ.50 వేలతో గ్రంథాలయం నిర్మించారు. ఇప్పటికే గ్రామంలో ఐదు తాగునీటి బోర్లు, 75 వీధి దీపాలు ఏర్పాటు చేశారు. కరోనా మొదటి, రెండో దశల్లో గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తన సొంత నిధులతో డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా శ్రద్ధ వహిస్తున్నారు. గ్రామానికి చెందిన కొంతమంది దొరబాబు అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డంకులు సృష్టిస్తున్నప్పటికీ వాటిని అధిగమించి ఆయన ముందుకు సాగుతున్నారు. తన సొంత డబ్బును గ్రామాభివృద్ధికి, గ్రామ ప్రజల పురోగతికి ఖర్చుపెట్టిన మహోన్నతమైన వ్యక్తి దొరబాబు అని పలువురు చెప్పుకుంటున్నారు.

వేచలపు దొరబాబు

871వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దంటూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో తలపెట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 871వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పి.భాస్కరరావు, ఎస్.నాగేశ్వర రావు, ఎస్.లోకేష్, ఎన్.కుమార్, ఎ.జగదీష్, బి.వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

ఎన్.వెంకట్రావు
ఎలక్ట్రికల్ ఇన్‌ఛార్జి ఎ.ఇ.
రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో
పేద ప్రజల అభ్యున్నతికి అంకితమైన
సేవలందిస్తూ, అదే విధంగా ప్రజాశక్తి పత్రిక
అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న
పత్రికా సంపాదకులు, ప్రతినిధులు, విలేకర్లు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

యు.కుమార్ గౌరీప్రసాద్
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
APEPDCL చోడవరం
డి.శ్రీనువాసరాజు A.E. చోడవరం టౌన్
టి.ఉదయ్‌కుమార్ A.E. చోడవరం రూరల్
కె.శంకరరావు A.E. దేవరాపల్లి
ఎం.చంద్రశేఖర్ A.E. కె.కోటపాడు
APEPDCL Division - చోడవరం

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
కె.రమణ H.W.O
S.C.Girl's Hostal, రావికమతం
రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
బి.సి.వెల్ఫేర్ అధికారిణి
బి.సి.గర్ల్స్ హాస్టల్, రావికమతం
రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

LIC CLASS 3,4 EMPLOYEES UNION
Chodavaram Base Unit, Visakhapatnam

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
APEPDCL
సబ్‌స్టేషన్-వడ్డాది
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు శుభాకాంక్షలు
జ్యోతి
సత్యవతి
కృష్ణవేణి
అంగన్‌వాడీ కార్యకర్తలు, వడ్డాది సెక్టార్
వడ్డాది గ్రామం, బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

కె.శివకుమార్
వెటర్నరీ డాక్టర్ వడ్డాది
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
USHODAYA CHODAVARAM

జి.రమణాజీ
ఉషోదయ విద్యాసంస్థలు
K.G to P.G
చోడవరం, ఫోన్ : 9059333612,
92477760402, 9703711415

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రతీ అక్షరం - ప్రజల పక్షం అనే నినాదంతో దినదినాభివృద్ధి చెందుతూ,
43వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా
ఇవియే హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎన్.రమణ హెచ్.డబ్ల్యు.ఒ.,
ఎస్.సి.బాయ్స్ హాస్టల్, వడ్డాది
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి
అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
వినాయక హెయిర్ స్టైల్ STYLE
వడ్డాది వెంకటేశ్వరస్వామి
ఆర్చి ఎదురుగా, వడ్డాది గ్రామం
బుచ్చయ్యపేట మండలం

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ పుష్పతాతపూడి
పశుసంవర్ధశాఖ అసిస్టెంట్ డైరెక్టర్
రావికమతం మండలం
రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
వీరబ్రహ్మేంద్ర
కార్పొంటర్స్ సంఘం
కొత్తకోట, రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
జంగం రామ సత్యనారాయణ
హెచ్.డబ్ల్యు.ఒ.,
ఎస్.సి.బోయ్స్ హాస్టల్, కొత్తకోట
రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.

అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హార్థిక శుభాకాంక్షలు
ఆర్.సత్యనారాయణ లైన్ ఇన్‌స్పెక్టర్
ఎం.గోపాల్ లైన్‌మేన్
కొత్తకోట విద్యుత్ సబ్‌స్టేషన్
రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.

ఆర్టీసీ అద్దె బస్సు కార్మికులపై వేధింపులు ఆపాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి ఆర్టీసీ డిపో యాజమాన్యం అద్దె బస్సు కార్మికులపై చేస్తున్న వేధింపులకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం డిపో ఎదుట అద్దె బస్సు కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి సర్క్యులర్‌కు విరుద్ధంగా కార్మికులపై చర్యలు తీసుకుంటున్నారు. 1/2019 సర్క్యులర్లో ఆర్టీసీ డ్రైవర్లకు అద్దె బస్సు డ్రైవర్లకు ఒకే విధమైన పనిష్మెంట్లు ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ ఇచ్చారని పేర్కొన్నారు. దీనిని రాష్ట్రంలో అన్ని డిపోలలో అమలు చేస్తున్నా, అనకాపల్లి జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. డ్యూటీకి వచ్చే ముందు బ్రీత్ అనలైజర్ పరీక్షలో వచ్చే పాయింట్ ఆధారంగా కార్మికుడిని ఒకరోజు డ్యూటీ ఆపాలని, పదేపదే వచ్చేటప్పుడు విధుల నుంచి తొలగించాలని, అటువంటిది యాజమాన్యం వెంటనే విధుల నుంచి ఆపేస్తుందని మండిపడ్డారు. బస్సు ఆపలేదని పాసింజర్ ఫిర్యాదు చేస్తే ఎటువంటి విచారణ లేకుండా డ్యూటీలు నిలుపుదల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థకు ఆదాయాన్ని తీసుకొస్తున్న అద్దె బస్సు కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందన్నారు. మరోవైపు కార్మికుల మధ్య కులం పేరుతో విభజన తీసుకొస్తున్నారని ఇది సరైనది కాదన్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే జరగబోయే సమ్మెకు ఆర్టీసీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ హైర్ బస్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పలక సత్యనారాయణ, సంఘం అధ్యక్షులు నాగ అప్పారావు, నాయుడు, వర్మ, శంకరరావు, కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు కార్మికులు

వాడ్రాపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి మృతి

ప్రజాశక్తి- మునగపాక రూరల్ :



శ్రీదేవి (ఫైల్‌ఫొటో)

మండలంలోని వాడ్రాపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వుప్పల శ్రీదేవి (38) గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం రాత్రి ఆమె స్వగ్రామమైన విజయరామరాజుపేటలో శ్రీదేవికి ఆకస్మికంగా గుండెపోటు రావడంతో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి ఆమె మరణించారు. వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, టిడిపి నాయకులు మళ్ల వరాహనరసింహరావు, ఈవోపీఆర్డీ ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది శ్రీదేవి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రికెట్ అంపైర్‌గా వేణుమాధవ్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లికి చెందిన క్రికెటర్ కెవెన్‌విపి.వేణుమాధవ్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ క్రికెట్ మ్యాచ్‌కు అంపైర్‌గా ఎంపికయ్యారు. ఈనెల 26న సింగపూర్, మయన్మార్ మహిళల మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్‌కు అంపైర్‌గా వ్యవహరించనున్నారు. గతంలో సౌత్ ఏషియన్ ఒలింపిక్స్ క్రికెట్ మ్యాచ్‌ల స్కోరర్‌గా పని చేశారు. అనకాపల్లిలో అనేక క్రికెట్ మ్యాచ్‌లు ఆడుతూ క్రికెట్ అభివృద్ధికి వేణుమాధవ్ సేవలు అందించారు. ఎంపైర్‌గా వేణుమాధవ్ ఎంపిక కావడం పట్ల ఉగ్గిన రాజు, ఉగ్గిన శ్రీను, నాగార్జున, అజ్జు, హరి, శ్రీకాంత్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

తోటాడలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : డెంగీ జ్వరాల వ్యాప్తి నేపథ్యంలో మండలంలోని తోటాడ పంచాయతీ పాలకవర్గం అప్రమత్తమైంది. గ్రామంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రధాన కాలువలు, దుకాణాల వద్ద బ్లీచింగ్ చల్లించారు. సర్పంచ్ దొడ్డి మంగవేణి భర్త కోటేశ్వరరావు నేతృత్వంలో పాలకవర్గ సభ్యులు, ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగీ కారక దోమలు మంచినీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, ఎయిర్ కూలర్లు, ఫ్రిజ్ వెనుక, ఫ్లవర్ వాజ్‌లు, పూలకుండీల్లో వృద్ధి చెందుతాయని తెలిపారు. డెంగీ, మలేరియా కారక దోమలను నిరోధించడానికి ప్రజా చైతన్యం ఎంతైనా అవసరమన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎరకాలమ్మ ఒడ్డు పండగ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ గ్రామంలో ఎరకాలమ్మ తల్లి అమ్మవారి ఒడ్డు పండుగ మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా లక్ష్మీ, ఆ గ్రామ పెద్దలు, భక్తుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ ఆసుపత్రికి అనుకూలమైన భవనం ఉన్నందున వైద్యులు తమ శక్తి వంచన లేకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఆదేశించారు. చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం చేశారు. ఆసుపత్రికి కావలసిన మౌలిక వసతులు సమకూర్చడం, శానిటేషన్, కొత్త భవనానికి కావాల్సిన వసతులు కల్పించడానికి, ప్రాధాన్యత గల వస్తువులు కొనుగోలు చేయడానికి సమావేశం తీర్మానించింది. ఆసుపత్రి అభివృద్ధి నిధులు లక్ష 75 వేల రూపాయలు ఉండగా ఆ నిధులతో డోర్ కటన్లు, ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్యం మెరుగు, మొక్కలు నాటి వాటి పరిరక్షణకు ఖర్చు చేయాలని కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రమేష్ బాబు, ఎంపీడీవో కాండ్రేగుల శశిదేవి, ఆస్పత్రి వైద్యాధికారిని డాక్టర్ నిర్మల, సర్పంచి దాడి ఎరుకు నాయుడు, గొండుపాలెం సర్పంచి బండారు కనక మల్లేశ్వరి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది, ఎల్‌డిసి పద్మావతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, తహశీల్దారు తదితరులు

ఎస్ఎస్ఎ ఒప్పంద ఉద్యోగుల నిరసన

నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఒప్పంద ఉద్యోగులు

ప్రజాశక్తి - పరవాడ

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎమ్ఇఒ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎపి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ విద్యా సొసైటీలో 2012 సంవత్సరం నుండి ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్, మండల లెవెల్ అకౌంటెంట్, సిఆర్పిలు, ఐఈఆర్‌టిలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. వీరందరూ ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక చేయబడ్డారని, అందువలన ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష అభియాన్ సొసైటీలో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని, పనికి తగ్గ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జులై నెల జీతాలు ఇంకా ఇవ్వలేదని, అందుకు తగ్గ బడ్జెట్ ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ప్రతి నెల 1వ తేదీ నాటికి జీతాలు జమ అయ్యేటట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.గోపాలరావు, నాగేశ్వరరావు, జి శ్రీనివాసరావు, ఎమ్ వరప్రసాద్ పాల్గొన్నారు.

జేఏసి ధన్యవాదాలు

అనకాపల్లి : ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ పిలుపుమేరకు ఈ నెల 21, 22 తేదీలలో జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం, రాంబిల్లి, పరవాడ, బుచ్చయ్యపేట, రావికమతం తదితర మండలాల్లో విద్యాశాఖ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాన ఎస్ఎస్ఎ ఒప్పంద ఉద్యోగులకు జెఎసి జిల్లా చైర్మన్ వివి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-చోడవరం :

స్తంభంపై వేలాడుతున్న లక్ష్మణరావు

పట్టణంలోని ద్వారకా నగర్ వద్ద ప్రైవేటు ఎలక్ట్రిషన్ సేవ లక్ష్మణరావు విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. మంగళవారం సాయంత్రం లక్ష్మణరావు విద్యుత్ స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా పైనుండి వెళుతున్న 11 కెవి విద్యుత్ వైర్ తగలడంతో షాక్‌కు గురై స్తంభం మీద వేలాడుతూ ఉండిపోయాడు. సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని పైనుండి కిందకి దించి చోడవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. అనంతరం పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

ఘనంగా డాక్టర్ మాధవరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో గత 30 ఏళ్లగా ఎన్నో సేవలందించిన డాక్టర్ మళ్ల మాధవరావు పుట్టినరోజు వేడుకలు తాళ్లపాలెంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గొంతిని శ్రీనివాసరావు ఆధ్వర్యాన డాక్టర్ మాధవరావును పూలమాల, శాలువాతో ఘనంగా సత్కారించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కలగా సోమేశ్వరరావు, నైనంశెట్టి రమణారావు, ఉల్లింగల రమేష్, జెర్రిపోతుల నూకనాయుడు, మాజీ సర్పంచ్‌లు కర్రి దుర్గునాయుడు, బుద్ధిరెడ్డి గంగయ్య, నారిపల్లి ప్రసాద్, మాణిబాబు, తాడేలు సూరిబాబు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పాత్రికేయునిపై దాడి హేయం

వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

ప్రజాశక్తి-కె.కోటపాడు

పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీలో జరుగుతున్న అక్రమాలపై కథనాలు రాస్తున్నారని ఆ మండల విశాలాంధ్ర విలేకరి పల్లి వెంకటరమణపై వైసీపీ సర్పంచ్ కుమారుడు దాడి చేసిన సంఘటనను మండలంలోని జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలియజేసి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జె.త్రిమూర్తులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపియుడబ్ల్యుజె జిల్లా సహాయ కార్యదర్శి కుబిరెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ అక్రమాలపై వార్తలు ప్రచురించే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం అప్రజాస్వామికమన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గజ్జి బాలగంగాధర్, శిలపరశెట్టి వెంకటరావు, శరగడం పరమేశ్వరరావు , కొరుపోలు రామకృష్ణ, యలమంచిలి ధర్మారావు పాల్గొన్నారు.

పెదముషిడివాడ సర్పంచ్ కుమారుడిని అరెస్టు చేయాలి : సిఐటియు

పరవాడ : పరవాడ మండల విశాలాంధ్ర విలేకరి పల్లి వెంకట రమణ అలియాస్ శ్రీనుపై సోమవారం మరణాయుధాలతో దాడి చేసిన సంఘటనపై విచారణ చేసి, బాధ్యులైన పెదముషిడివాడ సర్పంచ్ కుమారుడు పల్లా అప్పారావు అలియాస్ కబాడీ అప్పారావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సర్పంచ్ కుమారుడు చేసిన భూ కుంభకోణాలు, అన్యాయాలు, అక్రమాలపై వార్త రాసినందుకు దారి కాసి చంపేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. మండలంలో ఇలాంటి రౌడీ దందాలు ఎప్పుడూ జరగలేదని, సౌమ్యంగా ఉండే పరవాడ ప్రాంతం రౌడీలు, గూండాలు పెరిగారని, ఇలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామికం

దేవరాపల్లి : అక్రమాలుపై వార్తలు ప్రచురించే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం అప్రజాస్వామికమని ఎపియుడబ్ల్యుజె చోడవరం ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీలో జరుగుతున్న అక్రమాలు సమస్యలపై కథనాలు రాస్తున్నారని అక్కడ విశాలాంధ్ర విలేకరి పల్లి వెంకటరమణపై వైసీపీ సర్పంచ్ కుమారుడు దాడి చేసిన సంఘటనను మండలంలో జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : భారత రాజ్యాంగమే మన ధర్మశాస్త్రమని, దానిని ప్రతి పౌరునికీ అవగాహన ఉండాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి ప్రధాన కార్యదర్శి కొతవరపు ప్రసాద్ అన్నారు. వేదిక జిల్లా అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన ప్రజాస్వామ్యం - భారత రాజ్యాంగం అనే అంశంపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని శ్రద్ధగా అధ్యయనం చేసి అర్థం చేసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు నిండినా అభివృద్ధి నామమాత్రంగా ఉందని, సర్వం అవినీతిమయమైందని పేర్కొన్నారు. పరిపాలన పారదర్శకంగానూ, అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటేనే ప్రజాస్వామ్యం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు ఆదిరెడ్డి చినకన్నబాబు, పారేపల్లి సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ బి.రాధ, ఉన్నత పాఠశాల హెచ్ఎం పడాల్ దాస్, కళాశాల ఎన్‌సిసి పిఒ కొండలరావు, రంది వెంకటరావు, కాటపల్లి అప్పారావు, పి.నానాజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నేత ప్రసాద్

ప్రారంభానికి సిద్ధంగా మహిళా మార్ట్

డ్వాక్రా సంఘాల సభ్యులే నిర్వాహకులు - పొదుపు సొమ్మే పెట్టుబడి

ఆనందపురంలోని చేయూత మహిళా మార్ట్

ప్రజాశక్తి -ఆనందపురం : మహిళలే నిర్వాహకులుగా ఏర్పాటుచేసిన చేయూత మహిళా మార్టు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. మండలంలోని డ్వాక్రా మహిళలందరూ తమ పొదుపు సొమ్మే పెట్టుబడిగా ఈ మార్ట్‌ను ఏర్పాటుచేసుకుని స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో పోలీస్ స్టేషన్ పక్కన మార్టును ఏర్పాటుచేశారు. అందులో అన్ని నిత్యావసర సరకులతోపాటు డ్వాక్రా మహిళలు తయారుచేసిన తినుబండారాలను విక్రయానికి అందుబాటులో ఉంచుతారు.

అంతా మహిళల పర్యవేక్షణలోనే...!

చేయూత మహిళా మార్ట్‌లో వస్తువుల కొనుగోలు నుంచి అమ్మకాల వరకు అంతా మహిళల పర్యవేక్షణలోనే జరగనుంది. మండలంలో 1,520 గ్రూపుల్లో 15,240 మంది సభ్యులు ఉన్నారు. ఒక్కొక్క సభ్యురాలు రూ.460 చొప్పున సమకూర్చారు. అందులో రూ.300 పెట్టుబడిగా, రూ.160 బిల్డింగ్ ఫండ్‌గా వినియోగించారు. మహిళా మార్ట్ నిర్మాణం, వస్తువుల కొనుగోలు నిత్యావసర సరకులుకు సుమారు రూ.70 లక్షలు వెచ్చించారు. రూ.40 లక్షలతో భవనం ఏర్పాటు, రూ.30 లక్షలతో వివిధ రకాల సరుకులను అందుబాటులో ఉంచారు.

11 మంది డ్వాక్రా మహిళలు కమిటీగా ఏర్పడి ప్రతి రెండేళ్లకోసారి ముగ్గురు సభ్యులను మార్చడానికి వీలుగా నిబంధనలు రూపొందించారు. మార్ట్‌ను కార్పొరేట్ సంస్థలను తలదన్నే విధంగా తయారుచేశారు. వస్తువుల అమరికకు అరలు, ఐదుగురు సిబ్బందితో సిసి కెమెరాల పర్యవేక్షణలో మాల్‌ను నడపనున్నారు. కమిటీ సభ్యులు కొనుగోలుదారులు వస్తువులు తరలించుకోవడానికి ట్రాలీలు, బకెట్లు కూడా ఏర్పాటుచేశారు. మార్ట్ నిర్వాహణ ద్వారా వచ్చే లాభాల్లో నిర్వహణ ఖర్చులు తీసేసి మిగతా మొత్తాన్ని పెట్టుబడి పెట్టిన సభ్యులందరికీ సమానంగా పంచుతారు. మహిళా మార్ట్ ముందు భాగాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వాటర్ ఫౌంటేన్‌ను ఏర్పాటు చేశారు. ఖాళీ ప్రదేశంలో గడ్డి పెంచి మొక్కలు ఏర్పాటుచేశారు. కొనుగోలుదారుల సౌకర్యార్థం క్యాంటిన్ ఏర్పాటుచేస్తున్నారు.

సుందరంగా తీర్చిదిద్దిన మహిళా మార్ట్ లోపలి భాగం

అందుబాటు ధరల్లో నిత్యావసరాలు

మహిళా మార్ట్‌లో నిత్యావసర సరకులన్నింటినీ అందుబాటులో ఉంచుతాం. బియ్యం, పప్పు దినుసులు, ఇంట్లో నిత్యం వాడుకునే వస్తువులు లభ్యమవుతాయి. బయట మార్కెట్ కంటే తక్కువ ధరకు అందించే ఏర్పాట్లుచేస్తున్నాం. తినుబండారాలు, ఇతర వస్తువులు తయారు చేసే డ్వాక్రా మహిళలు సంప్రదిస్తే వారికి గుర్తింపునిచ్చి విక్రయించడానికి స్టాళ్లలో పెడతాం. ఆగస్టు చివరి నాటికి ఈ మాల్‌లు ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లూ చేశాం. బిల్డింగ్ ఏర్పాటుకు లవ్ అండ్ కేర్ సంస్థ రూ.14 లక్షలు ఆర్థిక సాయం అందించింది. మిగిలిన మొత్తాన్ని డ్వాక్రా మహిళలే సమకూర్చుకున్నారు. రూ.16 లక్షలతో ప్యాకింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నాం. మెటీరియల్‌ను ప్యాక్ చేసి నాలుగు మండలాలకు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

శోభారాణి
డిఆర్‌డిఎ పీడీ

దిశ సెంటర్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

- మంత్రులకు సిఐటియు విజ్ఞప్తి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కెజిహెచ్ దిశ వన్ స్టాప్ సెంటర్ (సఖి) ఉద్యోగులకు బకాయి ఉన్న పది నెలలు జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లకు దిశా సెంటర్ ఉద్యోగులతో కలిసి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 సంవత్సరాల క్రితం వన్‌స్టాప్ సెంటర్ (సఖి)లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించారన్నారు. నాటి జీతాలనే నేటికీ ఇస్తుండటం శోచనీయమన్నారు. గత ఏడాది నవంబరు నుంచి ఇప్పటి వరకూ పది నెలల జీతాలు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండు సంవత్సరాలుగా వీరికి సక్రమంగా బడ్జెట్ విడుదల చేయడం లేదన్నారు. కనీసం విధులకు హాజరు కావడానికి రవాణా ఛార్జీలు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వడ్డీలకు అప్పులు చేసుకొని ప్రతిరోజూ విధులకు హాజరవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో వున్న పది నెలల జీతాలను ఇవ్వాలని, ప్రతి నెలా జీతాలు అందేటట్లు చర్యలు చేపట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో దిశ ఉద్యోగులు కె.కుసుమ, ఆర్.అరుణ, ఎస్.దేవి, జి.రాజేష్, డి.అప్పలరాజు, జి.కొండలరావు, ఎం.వెంకటరావు, టి.అరుణకుమారి పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నేతలు

పిఆర్‌సి బకాయిలు ఇవ్వాలి

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్

సమావేశంలో మాట్లాడుతున్న అంబేద్కర్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : 11వ పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం ఎన్ఎడి వద్దగల సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సమావేశం అధ్యక్షులు దాసరి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అంబేద్కర్ మాట్లాడుతూ 11వ పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించాలని, అసంబద్ధ వర్క్ అడ్జస్ట్‌మెంట్‌ను వెంటనే నిలుపుదల చేయాలని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న జిఒ నెంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్ఎస్.నాగమణి, నాయకులు తాడాన అప్పారావు, రొంగలి ఉమ, కె.రాంబాబు, సామా రాజులు, చుక్క సత్యం, ఉప్పాడ రాము, రియాజ్ అహ్మద్, విజయకుమారి పాల్గొన్నారు.

పోస్టరు ఆవిష్కరిస్తున్న డివైఎఫ్ఐ నేతలు

డివైఎఫ్ఐ జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 25న విజయవాడలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్ రాజు, కార్యదర్శి కె.సంతోష్ విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సుకు సంఘం జాతీయ అధ్యక్షులు, కేరళ ఎంపీ రహీం ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ మేరకు మంగళవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. నిరుద్యోగులకు స్థానిక పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు కల్పిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీ నీటిమూటగానే మిగిలిపోయిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరిట రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను ఏళ్లు గడుస్తున్నా నింపడం లేదన్నారు. నేడు ప్రభుత్వ విధానాలే నిరుద్యోగ సమస్యను పెంచిపోషిస్తున్నాయని తెలిపారు. విద్యాలయాల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలతో నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు.

చిత్రకారుడు సూర్యనారాయణ మృతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : చిత్రకారునిగా, రచయితగా, రేడియో డబ్బింగ్ ఆర్టిస్టుగా సేవలందిస్తున్న గొండేల సూర్యనారాయణ (72) రామ్‌నగర్‌లోని తన నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు. కోరమాండల్ ఫెర్టిలైజర్స్‌లో పనిచేస్తూ విభిన్న కళారంగాలకు ఆయన సేవలు అందించారు. సురేష్ ఆర్ట్స్ అధినేతగానూ, ది విశాఖ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షునిగానూ చిత్రకారుల సంక్షేమానికి కృషి చేశారు. నవలా రచయితగా ఆకాశవాణిలో నాటకాలు, పద్యాలు, సూక్తి ముత్తావళి, ఏక పాత్రాభినయం వంటివి అందించారు. జాషువా అవార్డు, డాక్టర్ సినారె స్మారక పురస్కారాలు పొందారు. ఆయనకు భార్య అరుణ, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు వున్నారు. కళాకారులు, కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రు నయనాలతో మంగళ వారం మధ్యాహ్నం జ్ఞానాపురం హిందూ శ్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా దుర్గారావు, విశాఖ సకల కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, సంపంగి సురేష్, చిత్రకారులు గొండేల బాలకృష్ణ పాల్గొన్నారు.

చిన్నారుల సంరక్షణకు సహకారం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : చిన్నారులకు అత్యుత్తమ పోషణను పారాచూట్ అడ్వాన్స్‌డ్ వర్జిన్ కోకోనట్ ఆయిల్ అందించనుందని మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్తి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరతరాలుగా చక్కని సంరక్షణ, పోషణకు మారుపేరుగా ఉన్న పారాచూట్ అడ్వాన్స్‌డ్ ఇప్పుడు బేబీ శ్రేణిని సగర్వంగా ఆవిష్కరించిందన్నారు. ఏళ్ల తరబడి నమ్మకమైనదిగా ఉన్న పారాచూట్ ఇప్పుడు శిశువుల సంరక్షణను కూడా అందిస్తోందన్నారు. మసాజ్ ఆయిల్, పోషణతో కూడిన సబ్బు, షాంపూ, లోషన్, క్రీమ్, రిఫ్రెషింగ్ పౌడర్లు అను ఆరు ఉత్పత్తులు వీటిలో ఉన్నాయన్నారు. ఇవి శిశువుల సున్నితమైన చర్మానికి సరైన సంరక్షణను అందించడానికి దోహదపడతాయని తెలిపారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర సదస్సుకు నరవ ప్రకాశరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 25న గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించనున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ కౌన్సిల్ సమావేశానికి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కమిషనర్ హోదాలో విశాఖకు చెందిన ఎవిఎన్ కాలేజీ పూర్వ వైస్ ప్రిన్సిపాల్, సంఘ సేవకులు నరవ ప్రకాశరావు హాజరుకానున్నారు. ఈ సమావేశానికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర చీఫ్ కమిషనర్, రాష్ట్ర విద్యాశాఖ పాఠశాలల కమిషనర్ ఎస్.సురేష్ కుమార్, అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు, జిల్లా కార్యదర్శులు హాజరవుతారని ప్రకాశరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్డు విస్తరణపై కమిషనర్ అసహనం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందన్నట్లు, నర్సీపట్నంలో ప్రధానరోడ్డు విస్తరణ పనులు మున్సిపల్ కమిషనర్‌కు తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. విస్తరణ పనులు వేగవంతం చేయాలని అధికారపక్షం నేతలు ఒత్తిళ్లు ఒకవైపు, సహకరించని కొందరు నిర్వాసిత వ్యాపారులతో తాను మానసికంగా ఇబ్బందులకు గురౌతున్నాయని కమిషనర్ కనకారావు బాహాటంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కట్టడాల తొలగింపు సందర్భంగా నిర్వాసిత వ్యాపారులతో మున్సిపల్ కమిషనర్ కనకారావు వాగ్వాదం, అతను అసహనానికి గురైన సందర్భంలో చేసిన వ్యాఖ్యలను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టగా, అది వైరల్ అవుతోంది. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రైనేజీ పనులు చేస్తారా? లేదా అంటూ అధికారపార్టీ నేతలు ఒత్తిడి చేస్తున్నారని, మరోవైపు అధికారపార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి, తమను వేధిస్తున్నారంటూ నిర్వాసితులు, ముఖ్యంగా వ్యాపారులు ఆవేదన, ఆందోళనతోపాటు బెదిరింపులకు కూడా పాల్పడుతున్నారంటూ కమిషనర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పనిచేయడం తనవల్ల కాదంటూ కమిషనర్ ఇబ్బంది పడుతూ మాట్లాడిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.

లేగదూడల ప్రదర్శన

ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు, నేతలు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని పాకలపాడు గ్రామంలో మంగళవారం లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఒంగోలు, గిర్‌దేశవాళి రకాలతో పాటు హెచ్‌పి, జెర్సీలకు సంబంధించి సంకరజాతి 90 లేగదూడలను ప్రదర్శించారు ఆరేళ్ల లోపు లేగదూడలు, ఆరేళ్లు పైబడిన లేగదూడలుగా రెండు కేటగిరీలుగా విభజించి, జాతి లక్షణాలు, ఎదుగుదల, వాటి ఫీడింగ్ ఆధారంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపిక చేసి, స్థానిక సర్పంచ్ రాజాన పద్మ, పశుగణాభివృద్ధి సంస్థ ఇఒ డాక్టర్ రామ్మోహన్, ఎవిహెచ్ ఎడి డాక్టర్ రాంబాబు, విశాఖ డెయిరీ మేనేజర్ సత్యనారాయణ బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో డా.రమేష్, డా.పుష్ప, డా.శిరీష, డా.భూను, అంబులెన్స్ డాక్టర్ హరిత, మండల పశు సహాయకులు, గోపాలమిత్రలు అప్పలనాయుడు, పెద్ద నాయుడు, డెయిరీ సెక్రటరీలు డిసీజ్ పాల్గొన్నారు.

60 మందికి ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - రావికమతం : ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు అన్నారు. మంగళవారం మండలంలో కవగుంట గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంలో రావికమతం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొని, 60 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వినూత్నంగా ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా వైద్యాధికారి, సిబ్బంది గ్రామాలకు వెళ్లి వైద్యసేవలను అందిస్తారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.కుమారి, డేటా ఆపరేటర్ మహేష్, ఎఎన్ఎం వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు రాము, నూకరత్నం పాల్గొన్నారు.

'తాండవ' నీటికి రైతన్నల ఎదురుచూపులు

ఒట్టిపోయి దర్శనమిస్తున్న కాలువలు
పూడికలైనా తొలగించని దైన్యస్థితి
వెలవెలబోతున్న శివారు పంట పొలాలు

సాగునీరు లేక ఎండిపోయిన పంటకాలువ

ప్రజాశక్తి -కోటవురట్ల: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా, నేటికీ మండలంలోని ఆయకట్టు పొలాలకు తాండవ రిజర్వాయర్ నుంచి సాగునీరు ఒక పర్యాయమైనా అందలేదు. నీటిని విడుదల చేసినప్పటికీ, ముందున్న పొలాలకు పూర్తిస్థాయిలో అందని స్థితిలో కిందనున్న మండలంలోని ఆయకట్టు భూములకు నీరు అందని స్థితి. ఒకపక్క వర్షాభావ పరిస్థితులు, మరోవైపు రిజర్వాయర్ నీటి విడుదల లేని పరిస్థితుల్లో దమ్ములు, వరినాట్లు వేయడం పరిస్థితిని పక్కనబెడితే, వరినారుమళ్ల సంరక్షణకు అన్నదాతలు ఆపసోపాలు పడుతున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో తాండవ నీరు వస్తుందని ఎదురుచూస్తున్న రైతులకు నిరాశ తప్పడం లేదు. మండలంలో నదీ పరివాహక ప్రాంతాల్లో బోరుబావులు ఉన్నచోట్ల అక్కడక్కడ వరినాట్లు ప్రారంభం కాగా, తాండవ కాలువ ఆయకట్టులో మాత్రం ఎక్కడా వరినాట్లు వేసే పరిస్థితి లేదు. ఈనెల 10న నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్ తాండవ జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు, తాండవ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 380 అడుగులు కాగా, ఇపుడు 368 అడుగులు మాత్రమే నీరు ఉందనితాండవ నీటిపారుదల ఇంజనీర్ వినయ్ అంటున్నారు. తాండవ డ్యాము పరిధిలో 50వేల ఎకరాలు ఆయకట్టు ఉందని, అందులో కోటవురట్ల మండలంలో సుమారు 5వేల ఎకరాలు ఆయకట్టు ఉన్నట్లు

బీడులుగా దర్శనమిస్తున్న శివారు పంటపొలాలు

పంట కాలువ మధ్యలో విరిగిపడి ఉన్న తాటి కొమ్మలు

వెల్లడించారు. రిజర్వాయర్ నుంచి విడుదలైన నీటితో ఇపుడు నాతవరం మండలంలో వరినాట్లు సాగుతున్నాయి.కోటవురట్ల మండలం కొత్తూరు వరకు నీరు వచ్చిందని వినయ్ తెలిపారు.

ప్రస్తుతం తాండవ రిజర్వాయర్‌లోకి నీటిరాక తగ్గిపోవడంతో, దిగవనున్న కాలువల్లోనూ నీటి ప్రవాహం వేగం తగ్గుతుందని తెలిపారు, కాలువలో పూడిక కారణంగా మండలానికి నీరు రాలేదని రైతులు చెబుతున్న దాంట్లో వాస్తవం లేదని, గత ఏడాది పూర్తిస్థాయిలో పూడిక తొలగించామని ,ఎక్కడైనా పూడిక కారణంగా ప్రవాహానికి అంతరాయం ఏర్పడితే తొలగిస్తామన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగానే నీరు దిగువ ప్రాంతానికి అందలేదని తెలిపారు, రానున్న రోజుల్లో వర్షాలు సమృద్ధిగా ఉన్నట్లయితే సాగునీటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

మానసిక ఆరోగ్యం అవసరం

ఎయు రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్

ప్రజాశక్తి-విశాఖపట్నం : మానసిక ఆరోగ్యం కలిగి ఉండటం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం సాధ్యపడుతుందని ఎయు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఎయు సైకాలజీ విభాగంలో నిర్వహించిన 'అడ్వాన్సెస్ ఇన్ కాగ్నిటివ్ సైన్సెస్ బెటర్ ఫ్యూచర్ ఫర్ ఏజింగ్ అండ్ న్యూరో డైవర్స్ పీపుల్ ' అంశంపై జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణమోహన్ మాట్లాడుతూ, నేటి సమాజంలో మానవ సంబంధాలలో మార్పులు చోటుచేసుకుంటు న్నాయన్నారు. సంతోషంగా జీవించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. విదేశాలలో వృద్ధులు సైతం ఎవరిపైనా ఆధారపడకుండా సొంతంగా పనిచేయడం స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. సమ వయస్కుల నుంచి వస్తున్న ఒత్తిడి యువతలో ఆత్మహత్యలను ప్రేరేపిస్తోందని తెలిపారు. సహనంతో సమాధానం ఇవ్వడం అలవరచుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలలో సైకాలజీ కౌన్సెలర్ ఉండటం అవసరమన్నారు. బాల్యం, పెరిగిన విధానం, విలువల వ్యవస్థ, సామర్థ్యాలు, జ్ఞాపకశక్తి, సాఫ్ట్‌స్కిల్స్ వంటివి వ్యక్తి ప్రగతిని ఎంతగానో ప్రభావితం చేస్తాయని చెప్పారు. మానవ ప్రవర్తనను తెలుసుకోవడం ఎంతో సంక్లిష్టమైన అంశమన్నారు.

కెనడాలోని అరెంజ్ న్యూరోసైన్సెస్ సంస్థ సిఇఒ డాక్టర్ వినయ్ సింఘ్ మాట్లాడుతూ, మానవ మస్తిష్కంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. సంయుక్తంగా పరిశోధనలు జరపాలని ఆహ్వానించారు. వయోభారాన్ని తగ్గించడం సాధ్యపడుతుందన్నారు. మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెవి.రామిరెడ్డి మాట్లాడుతూ, నిత్యం తమ ఆసుపత్రికి పదుల సంఖ్యలో చిన్నారులు వివిధ మానసిక సమస్యలతో వస్తున్నారని, వారికి అవసరమైన చికిత్సలను అందిస్తున్న విధానం గురించి వివరించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమస్యలకు మూలాలను అన్వేషించడం ఎంతో అవసరమన్నారు. అధునాతన పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడానికి ఇటువంటి సదస్సులు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. విభాగాధిపతి ఆచార్య ఎంవిఆర్.రాజు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో వృద్ధులు 14 శాతం ఉన్నారని, 2030 నాటికి వీరి జనాభా 30 శాతానికి పెరుగుతుందన్నారు. ప్రస్తుతం భారతీయుల జీవన కాలం 67సంవత్సరాలు మాత్రమేనని, ఇది మరింత పెరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. శిక్షణ పొందిన సైకాలజీ నిపుణుల అవసరం భవిష్యత్తులో మరింత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాధాకృష్ణ తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో విభాగ విద్యార్థులు, పరిశోధకులు, సైకాలజీ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్లలో మోస్తరు వర్షం

మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో చేరిన నీరు

ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వర్షపునీరు

ప్రజాశక్తి- కోటవురట్ల: మండల వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుండి ఎండతో అల్లాడిన ప్రజలు, మధ్యాహ్నం మూడు గంటలకు వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి ప్రధాన రహదారిపై నీళ్లు చేరాయి, ప్రధానంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణతో పాటు ప్రధాన రహదారిపై వర్షపునీరు ప్రవహించి, చిత్తడిగా తయారవుతుంది, అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనాథ పిల్లలకు నిత్యావసరాలు

నిత్యావసరాలను అందజేస్తున్న శంకర్

ప్రజాశక్తి -నక్కపల్లి :నక్కపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత మేడేటి శంకర్ దంపతులు తన కుమారుడు జన్మదినం సందర్భంగా మంగళవారం పాయకరావుపేటలో సమత ప్రాజెక్టు అనాథ ఆశ్రమంలో పిల్లలకు బియ్యం బస్తాలు, నిత్యావసర సరుకులను అందజేశారు. అదేవిధంగా నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాలకు నాలుగు సీలింగ్ ఫ్యాన్లు బహూకరించారు. హెచ్ఎం సుందరరావు, ఉపాధ్యాయురాలు పద్మావతిలకు సీలింగ్ ఫ్యాన్‌లను అందజేశారు. పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ బహూకరించడంపై శంకర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. అమలకంటి అప్పారావు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయాన్ని కాంక్షిస్తూ ర్యాలీ

ప్రజాశక్తి -కోటవురట్ల: ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతం కావాలని మంగళవారం స్థానిక కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు ప్రత్యేక అధికారి సరితా దేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇప్పటికే చంద్రయాన్-1 చివరి దశలో విఫలం కావడం, రెండు రోజుల క్రితం రష్యా లూనార్ ప్రాజెక్టు కూడా విజయవంతం కాని పరిస్థితుల్లో, ఇపుడు చంద్రయాన్ -3పైనే యావత్ ప్రపంచం ఎదురుచూ స్తోందని, విశ్వమానవాళి ఆకాంక్షలను నెరవేర్చేలా చంద్రయాన్ విజయవంతమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ర్యాలీ చేస్తున్న కస్తూర్బా విద్యార్థినులు

ప్రజాశక్తి
11
బుధవారం 23 ఆగస్టు 2023

తిమ్మాపురంలో ఇద్దరికి డెంగీ నిర్ధారణ

అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం: మండలంలో మేజర్ పంచాయితీ తిమ్మాపురంలో ఇద్దరు వ్యక్తులు డెంగీ బారిన పడినట్లు పెనుగొల్లు వైద్యాధికారి రాజేశ్వరి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా వైద్యాధికారుల నుంచి వచ్చిన సమాచారంకు తిమ్మాపురంలో ఇరువురికి డెంగీపాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో అప్రమత్తమైన వైద్య సిబ్బంది గ్రామంలో హుటాహుటిన స్ప్రేయింగ్ చేపట్టారు. ఎఎన్ఎం, ఆశ కార్యకర్తలు, సూపర్వైజర్లు,ఫీల్డ్ ఇంటింటా జ్వరాలపై సర్వేచేశారు. యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ, వర్షాలు కురుస్తుండడంతో ఇళ్లు, పరిసరాలను నీటి నిల్వ లేకుండాపరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు,

నీటి నిల్వకు ఆస్కారమున్న వాడిపడేసిన ప్లాస్టిక్‌గ్లాసులు, కొబ్బరి బోండాలతోపాటు పాతబడిన టైర్లు, రుబ్బురోలు, కూలర్స్, ఎసిలు, రిఫ్రిజిరేటర్లలో ఇతరత్రా ఎక్కడైనా నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు.కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాయుడు, హెల్త్ వెల్నెస్‌సెంటర్ పర్యవేక్షకులు దేవరాజు, ఆరోగ్య బోధకుడు శ్రీనివాస్ హెల్త్ సూపర్వైజర్స్ ఆదినారాయణ మూర్తి, సాయి, హెల్త్ సెక్రటరీ చిన్నారి, ఎంఎల్‌హెచ్‌పి భవాని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మురుగు గుంటల్లో యాంటీ లార్వా ఆపరేషన్‌లో వైద్యసిబ్బంది

కొనసాగుతున్న గిరిజనుల దీక్షలు

దీక్షల్లో పాల్గొన్న అణుకు గిరిజనులు

ప్రజాశక్తి -కోటవురట్ల: రహదారి, పాఠశాల, ఇతర మౌలిక వసతుల కల్పించాలని డిమాండ్ చేస్తూ, అణుకు గిరిజనులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 47వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు డేవిడ్‌రాజు మాట్లాడుతూ 47 రోజులుగా పాఠశాల, రహదారి కల్పించాలని గిరిజనులు చేపడుతున్న దీక్షలకు ప్రభుత్వం స్పందించి పాఠశాల ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అయితే రహదారి మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నార కార్యక్రమంలో అణుకు గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

సంక్షేమ కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బాబురావు

ప్రజాశక్తి -నక్కపల్లి : ప్రతి గడపకూ లబ్ధి చేకూర్చడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఉపమాక పంచాయతీ మనబాలవానిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇంటింటా పర్యటించి,. సంక్షేమ పథకాలకరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలన్నిటినీ జగన్మోహన్ రెడ్డి అమలు చేసి చూపించారన్నారు.

కార్యక్రమంలో ఎంపిపి రత్నం, జెడ్‌పిటిసి కాసులమ్మ, వైస్ ఎంపిపిలు నానాజీ, ఈశ్వరరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఎలమంచిలి తాతబాబు, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు, వైసిపి నాయకులు కొల్లాటి బుజ్జి, మనబాల తాతారావు, దేవుళ్ళు, నూకతాత, గొర్ల బాబూరావు పాల్గొన్నారు .

చలో విజయవాడ జయప్రదానికి..

మున్సిపల్ కార్మికుల బైకు ర్యాలీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సమస్యలపై ఈ నెల 24న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్మికులు విశాఖ నగరంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ఆర్‌టిసి కాంప్లెక్స్, జివిఎంసి ప్రధాన కార్యాలయం, జగదాంబ జంక్షన్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.నూకరాజు, ఉపాధ్యక్షులు శీర రమణ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. యుజిడి, మలేరియా, ఇంజినీరింగ్ విభాగం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. హెల్త్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం ఇవ్వాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ర్యాలీ అనంతరం ఆర్‌కె.బీచ్‌లో జల దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.నాయుడు, ఇ.ఆదినారాయణ, ఎం.ఈశ్వరరావు, పి.అప్పలరాజు, శ్రావణ్, శ్రీను, మహేశ్వరి, పైడమ్మ, విజయ, భాస్కరరావు పాల్గొన్నారు.

బైకు ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి -నక్కపల్లి :గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇఒపిఆర్‌డి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశంలో మాట్లాడుతూ వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమలు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో తప్పనిసరిగా వీధిలైట్లు సమకూర్చాలన్నారు. బాధ్యతగా విధులు చేపట్టాలన్నారు .

సచివాలయ కన్వీనర్లకు ఉచిత బీమా

ప్రజాశక్తి - రావికమతం : సచివాలయ కన్వీనర్లందరికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉచిత బీమా సౌకర్యంకల్పించనున్నట్లు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యేకరణం ధర్మశ్రీ తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ నియోజకవర్గంలో చోడవరం, బుచ్చయ్యపేట, రోలుగుంట, రావికమతం మండలాల పరిధిలోని 86 సచివాలయాల్లో 258మంది సచివాలయ కన్వీనర్లుకు ఈ బీమా సౌకర్య

ఘనంగా చిరు జన్మదిన వేడుకలు

అనకాపల్లిలో రక్తదానం చేస్తున్న చిరు అభిమానులు

ప్రజాశక్తి -అనకాపల్లి : సర్వేజనా ఐక్య వేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరమేష్ ఆధ్వర్యంలో మంగళవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాతల చేతుల మీదగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ రాజు, డాక్టర్ కనక దుర్గ, హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ బంటు శివ, కన్నతల్లి ప్రభాకర్, రాపోలు సత్యనారాయణ పాల్గొన్నారు.

నక్కపల్లి : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను నక్కపల్లిలో అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిరంజీవి అభిమాన సంఘం ఉత్తరాంధ్ర ప్రతినిధి లంక శ్రీనివాస్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.అనంతరం స్థానిక సిహెచ్‌సిలో రోగులకు పాలు, రొట్టె, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిరు అభిమానులు మేడేటి శంకర్, రఘు, కొప్పిశెట్టి వీరబాబు, సకురు దుర్గ, కామేష్, బాలాజీ, గంగా నాగేశ్వరరావు, అయినవెల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఉపమాకలో చిరంజీవి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిరు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రగడ బాబ్జి, అభిమానులు పాల్గొన్నారు .

పరవాడ: మెగాస్టార్, పద్మభూషణ్ చిరంజీవి 68వ జన్మదిన వేడుకలు మంగళవారం జివిఎంసి 79వ వార్డు పరిధి లంకెలపాలెం జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మడక రమేష్ నాయుడు, జనసేన నాయకురాలు గొన్న రమాదేవి, ఆలయ కమిటీ చైర్మన్ మాదాసు వాసుదేవరావు, పిల్లా సతీష్, బుగిడి గోవిందరావు, గనిరెడ్డి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో తూర్పుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో...

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి ు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సిడిపిఒ శ్రీగౌరి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చీడిగుమ్మల-1 అంగన్వాడీ కార్యకర్త(బిసి-ఎ), కొంగసింగి-1 సహాయకురాలు (బిసి-డి), పోలవరం సహాయకురాలు(ఒసి) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నెల 29వ తేదీ 5 గంటల లోపు నేరుగా గానీ, రిజిస్టర్ పోస్టు ద్వారా గానీ దరఖాస్తులు అందజేయాలన్నారు.

శ్మశానవాటిక ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి - చీడికాడ : మండలంలోని సిరిజం పంచాయతీ సిరిజం గదబూరు గిరిజనులు పూర్వీకుల నుంచి వినియోగిస్తున్న శ్మశానవాటికను ఆక్రమించి, ఇటీవల రీసర్వేలో తమపేర్లు నమోదు చేయించుకున్నారని ఆ గ్రామ గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. శ్మశానవాటిక పక్కనే స్థలం ఉన్న యాదవ కుటుంబీకులు, శ్మశాన స్థలం 40 సెంట్లు కూడా తమపేరిట రాయించుకున్నారని, దీనిపై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు.ఆర్‌డిఒ, ఎస్‌పిలకు కూడాదీనిపై ఫిర్యాదు చేయనున్నామని, ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని 70మంది గదబూరు గిరిజనులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

నేడు లంపీ స్కిన్ వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-రోలుగుంట :లంపి స్కిన్ (ముద్ద చర్మ) వ్యాధి నివారణ టీకాలు ఈ నెల 23న రోలుగుంట గ్రామంలో ఉచితంగా వేయనున్నట్లు రోలుగుంట పశు వైద్యాధికారి డాక్టర్ నూకేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైరస్ మూలంగా వ్యాపిస్తున్న ఈ వ్యాధి వచ్చాక చికిత్స కన్నా. ముందే టీకాలు వేయించి అరికట్టాలని సూచించారు. రాయితీపై సంపూర్ణ మిశ్రమ దాణా, గడ్డి కోతయంత్రం ప్రభుత్వపరంగా సరఫరా చేస్తుందని, ఆసక్తి గలవారు పశు వైద్యశాలను సంప్రదించాలని కోరారు.

కొమిర సచివాలయ పనితీరుపై సర్పంచ్ ఆగ్రహం

ప్రజాశక్తి - రావికమతం: మండలంలో కొమిర సచివాలయ సిబ్బంది పనితీరు అధ్వానంగా ఉందని కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి ఉందన్నారు. కవగుంట నుంచి కిలోమీటరు దూరం నడిచి, వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబాటులో లేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని, ముఖ్యంగా డిజిటల్ అసిస్టెంట్ తీరు మరీ దారుణంగా ఉందని ఆరోపించారు. ప్రజలకు సేవలను చేరువ చేయాలని ముఖ్యమంత్రి జగన్ వాలంటీరు,ల సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెడితే, అంతా తామే అన్నట్లు వాలంటీర్లు, సచివాలయ యంత్రాంగం వ్యవహరిస్తున్నారని, ప్రజల ఓట్లతో గెలిచిన సర్పంచ్‌లు, వార్డుసభ్యులంటే లెక్కలేకుండా, వారి ప్రమేయం లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వాలంటీర్ల సంతకాలతోనే పనులన్నీ చేసేస్తే, ఇక సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు ఎందుకని ప్రశ్నించారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తీరుమారకపోతే, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

తహశీల్దార్‌గా రవికుమార్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం తహశీల్దార్‌గా బి రవికుమార్ ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు. సోమవారం రాత్రి 9.గంటలకు అధికారులకు గానీ, సిబ్బందికి గానీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గోప్యంగా వ్యవహరించి బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరేందుకు ఫైల్ సిద్ధం చేయమని ఆర్ఐ వెంకటలక్ష్మి, సత్యనారాయణలకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, జాయిన్ అయ్యారు. ఆర్‌డిఒ జయరాం, ఇన్‌ఛార్జి తహశీల్దార్ అన్నాజీరావు, హైకోర్టులో కేసు నిమిత్తం సోమవారం వెళ్ళగా, వారికి కూడా సమాచారం అందించకుండా రవికుమార్ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిసింది.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి -కోటవురట్ల: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్ఐ నారాయణరావు సూచించారు. మంగళవారంకోటవురట్ల ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం, ట్రిపుల్ డ్రైవింగ్, హెల్మెట్ ధారణ లేకపోవడం, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఇతర వాహన పత్రాలు లేకపోవడం, మితిమీరిన వేగం సరికాదని సూచించారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని వాహనదారులకు సూచించారు.

ఎయుతో కెనడా సంస్థ ఎంఒయు

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కెనడాకు చెందిన ఆరెంజ్ న్యూరో సైన్సెస్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. మంగళవారం ఎయు వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఎయు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆరెంజ్ న్యూరోసైన్సెస్ సంస్థ సిఇఒ డాక్టర్ వినయ్ సింఘ్ సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఎయు సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎంవిఆర్.రాజు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ఒప్పందంలో భాగంగా డిజిటల్ థెరపీ సెంటర్ ఏర్పాటు, పరిశోధకులకు ఉచిత శిక్షణ అందించడం, రూ.10 లక్షలు విలువైన థెరపీ లైసెన్స్‌ను ఎయుకు అందించనుంది. రెండు సంస్థలు సంయుక్తంగా విద్య, బోధన, పరిశోధన సంబంధ అంశాలలో కలసి పనిచేయాలని నిర్ణయించారు.

విసి ప్రసాదరెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఎయు రిజిస్ట్రార్ కృష్ణమోహన్, ఆరెంజ్ న్యూరో సైన్సెస్ సిఇఒ వినయ్‌సింఘ్

క్రీడా పోటీల్లో కెజిబివి విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి -భీమునిపట్నం : కర్నూలు జిల్లా డిఎస్ఎ స్టేడియంలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగిన అండర్ -17 ఆటియా పాటియా క్రీడా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ గంగాకుమారి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అబి, నందించారు. ఈ కార్యక్రమంలో పిఇటి వరలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

తీరు మార్చుకోవాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఆకతాయిలు తీరు మార్చుకోవాలని ఎస్ఐ భరత్ కుమార్‌రాజు హెచ్చరించారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది
తల్లిదండ్రుల కమిటీ - మరుపాక
ఎ.పి.మోడల్ స్కూల్
మరుపాక గ్రామం,
రావికమతం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
Partners:
K.V. SETTY
K.SARITHA
ఔనండి!
HP GAS your friendly gas
HP GAS
PUSHKALA AGENCIES
7-278, Kothuru Junction, Chodavaram - 531036,
Anakapalle District, Tel. 245122, 246820.
email : pushkala Visakh@hpgas.hpcl.co.in
website : www.hindpetro.com

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ బండి నూకలమ్మ-శ్రీను
సర్పంచ్, చోడవరం గ్రామపంచాయితీ
పుల్లేటి వెంకటరావు
ఉపసర్పంచ్,
చోడవరం గ్రామపంచాయితీ
కె.వి.ఎ.యస్. నారాయణరావు
పంచాయితీ కార్యదర్శి
చోడవరం
చోడవరం గ్రామపంచాయితీ
చోడవరం మండలం, అనకాపల్లి జిల్లా.

43 వార్షికోత్సవం
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ది చోడవరం కో-ఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్
గోవాడ, చోడవరం మండలం, అనకాపల్లి జిల్లా.
శ్రీ వి.వెంకటరావు
డైరెక్టర్ ఆఫ్ సుగర్ & కేన్ కమీషనర్
శ్రీ పి.రవి సుభాష్
I.A.S.,
జిల్లా కలెక్టర్ / పర్సన్ ఇన్‌ఛార్జీ
శ్రీ వి.ఎస్.నాయుడు
B.Sc., MBA,
AVSI (Tech), ASTA
మేనేజింగ్ డైరెక్టర్

Prajasakti 43rd Anniversary Greetings...
BUTCHIBABU
TRADERS
(Marble Tiles Wholesale Dealer)
All Vitrified & Ceramic Wall Tiles
Johnson
Kajarla
Parryware
Cera
Sanitaryware
Main Road, Gandhi Gramam, Chodavaram
Anakapalle Dist. A.P. - 531 036